


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 40 వెల : 4 గురువారం 23 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

### హైదరాబాద్‌లో కొత్తగా హెచ్‌సీఎల్ టెక్ సెంటర్
# విస్తరణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం

**హైదరాబాద్,జనవరి22 :** ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ హైదరాబాద్ లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు, హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సివిజయకుమార్‌తో చర్చలు జరిపారు. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్‌లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ అందుకుంది. దీంతో దాదాపు 5,000 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటీలో ప్రతిభా వంతులైన నిపుణులతో ఇప్పటికే హెచ్‌సీఎల్ గ్లోబల్ నెట్‌వర్క్ సెంటర్ గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని హెచ్‌సీఎల్ టెక్ సీఈవో



విజయకుమార్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో హెచ్‌సీఎల్ సేవల విస్తరణను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్వాగతించారు.

### బేటీ బచావో, బేటీ పడావోకు పదేళ్లు
## ట్విటర్ వేదికగా భావోద్వేగానికి లోనైన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,జనవరి22:** ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన 'బేటీ బచావో, బేటీ పఢావో' కార్యక్రమం నేటితో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. 'నేటితో బేటీ బచావో, బేటీ పఢావో ఉద్యమానికి పదేళ్లు పూర్తవుతాయి. గత దశాబ్ద కాలంలో ఇది ఒక కీలక పరివర్తన, ప్రజల–ఆధారిత చొరవగా మారింది. అన్ని వర్గాల భాగస్వామ్యాన్ని పొందిందని' ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. లింగ అడ్డంకులు, పక్షపాతాలను అధిగమించడంపై ఈ ఉద్యమం దృష్టి సారించిందని, ఆడపిల్లలకు విద్య, అవకాశాలు ఉండేలా చూసేందుకు ఈ కార్యక్రమం మార్గం సుగమం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆడ పిల్లల లింగ నిష్పత్తులను సమతుల్యం చేయడం కోసం ప్రజలతోపాటు వివిధ కమ్యూనిటీ సంస్థలు చేపట్టిన ప్రయత్నాలకు, అంకిత భావానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం పిల్లల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లాలు గణనీయమైన మెరుగుదలను సాధించాయని, అవగాహన ప్రచారాలు లింగ సమానత్వం, ప్రాముఖ్యతను తెలియజేయడంలో హితోదికంగా తోడ్పడ్డాయన్నారు. దేశంలోని మహిళల హక్కులను కాపాడేందుకు, వారి విద్యకు భరోసా కల్పించేందుకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 'ఈ ఉద్యమాన్ని కింది స్థాయి నుంచి ఉధృతం చేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నానన్నారు. మన కుమార్తెల హక్కులను పరిరక్షించడాన్ని కొనసాగిద్దాం, వారి విద్యను నిర్ధారిద్దాం.

## జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం
### ఉమ్మడిగా కోర్టుల్లో సవాల్ చేసిన 22 రాష్ట్రాలు



**వాషింగ్టన్,జనవరి22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇందులో పౌరస త్వంపై చేసిన ఉత్తర్వులను పలు రాష్ట్రాలు వ్యతిరే కిస్తున్నాయి. ట్రంప్ చెప్పినట్టుగానే వల సలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1.40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో, సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది మన వారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటివారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

### రేషన్‌కార్డుదారులకు
## మరో శుభవార్త
త్వరలో రేషన్‌షాపుల్లోనే కొడిగుడ్ల పంపిణీ



**హైదరాబాద్,జనవరి22:** తెలంగాణలోని రేషన్ కార్డు దారులకు మరో కొత్త శుభవార్త వినిపించనుంది. కోడిగుడ్డులోని పోషక విలు వలను దృష్టిలో ఉంచుకొని రేషన్ షాపుల్లో గుడ్లు కూడా పంపిణీ చేయాలని నేషనల్ ఎగ్ చికెన్ ప్రమోషన్ కౌన్సిల్ (ఎన్‌ఈసీపీసీ) తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. సాధార ణంగా రేషన్ షాపుల్లో పప్పులు, బియ్యం, నూనెలు వంటి నిత్యవసర వస్తువులు పం పిణీ చేస్తుంటారు.

## తెలంగాణలో కొనసాగుతున్న పెట్టుబడుల వేట
### రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు

ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని అంచనా
తెలంగాణ వృద్ధిలో ఈ డేటా సెంటర్ మరో మైలురాయి : ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు




**హైదరాబాద్,జనవరి22:** తెలంగాణ ప్రభుత్వం దావోస్‌లో పెట్టుబడుల వేట కొనసాగిస్తోంది. ఇదివరకే యూనిలీవర్, హెచ్‌సీఎల్ లాంటి దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు కంట్రోల్ ఎస్ ముందుకొచ్చింది. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా రూ.10 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కంట్రోల్ ఎస్ సంస్థ ప్రతినిధులు సంతకాలు చేశారు. తెలంగాణలో అత్యాధునిక డేటాసెంటర్ క్లస్టర్‌ను నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ కంపెనీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు తెలంగాణ బృందంతో భేటీ అనంతరం సంతకం చేసింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ ప్రభుత్వంతో ఈ ఒప్పందం కుదిరింది. ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఈ కంపెనీ రూ. 10,000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. ఓవరాల్ గా 400 మెగా వాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ రూపొందనుంది. ఈ ప్రాజెక్ట్ దాదాపు 3,600 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని తెలంగాణ ప్రతినిధులు అంచనా వేశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో కంట్రోల్ ఎస్ వారు నెలకొల్పనున్న ఈ డేటా సెంటర్ మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

## రాష్ట్రంలో ప్రజాప్రతినిధులకే రక్షణ లేదు
### ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,జనవరి22:**రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులకు కూడా రక్షణ లేకుండాపోతుందని, కాంగ్రెస్ గూండాలు హద్దులు దాటుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో దివ్యాంగుడైన ఒక మాజీ ఎమ్మెల్యేకే రక్షణ లేదని.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుండగులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విమర్శలు చేశారు. బీఆర్ఎస్‌కు భయపడి నల్గొండ రైతు మహాధర్నాకు అనుమతి ఇవ్వలేదని.. ఫ్లెక్సీలు చింపి, ఏకంగా ఓ ప్రభుత్వ ఆఫీసులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గూండాలు దివ్యాంగుడైన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని బూతులు తిడుతూ పోలీసుల ముందే దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. దాడి చేసింది మంత్రి గూండాలు అయితే.. పోలీసులు భూపాల్ రెడ్డిని అరెస్ట్ చేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఫైర్ అయ్యారు. ప్రశ్నించిన తమ నేతను అరెస్ట్ చేసి.. దాడి చేసిన వారిమీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇదీ కాంగ్రెస్ అరాచక పాలన తీరని మండిపడ్డారు. తమ నాయకుడు కంచర్ల భూపాల్ రెడ్డి మీద జరిగిన పాశవిక దాడిని ఖండిస్తున్నానన్నారు. బాధ్యులపై కేసులు నమోదు చేయాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ ఎక్స్‌లో పేర్కొన్నారు ఇదిలా ఉండగా.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ తలసాని శ్రీనివాసరావు ఇంట్లో సమావేశమయ్యారు. నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు.

### దావోస్‌లో ఒకే వేదికపై
## ముగ్గురు సిఎంలు




**దావోస్,జనవరి22 :** దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు.

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు
### కొన్ని చిత్రాలను విడుదల చేసిన నాసా



**లక్నో,జనవరి22 :**ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో భాగంగా త్రివేణీ సంగ మంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో భక్తుల కోసం యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లు వంటి నిర్మాణాలు చేపట్టింది. దీంతో మహాకుంభ్ మొత్తం ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను షేర్ చేసింది ఇస్రో. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపించింది. ఇక డిసెంబర్ 22 నాటికి నిర్మాణాలు వెలిశాయి.

## తెలుగు రాష్ట్రాలకు పలువురు న్యాయమూర్తులు
### తెలంగాణకు నలుగురు..ఎపికి ఇద్దరు కేటాయింపు




**న్యూఢిల్లీ,జనవరి22 :** తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది. తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది.

# అర్హులందరికీ రేషన్ కార్డు..ఇందిరమ్మ ఇల్లు
## కరీంనగర్ జిల్లాలో మంత్రుల హామీ

**కరీంనగర్,జనవరి22:** అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తామని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు. పేదలందరికీ కార్డులు ఇస్తామని, ప్రతిపక్షాలు ఆరోపించినట్లు ఎవ్వరూ భయపడొద్దని మంత్రి చెప్పారు. వివిధ గ్రామసభల్లో మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దన్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు గ్రామసభలో ఉత్తమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన దరఖాస్తులు అన్నీ పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈరోజు దరఖాస్తు ఇచ్చినా రేషన్ కార్డు ఇస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని ఆయన మండిపడ్డారు.



కాగా, తెలంగాణ వ్యాప్తంగా జనవరి 21 నుంచి గ్రామసభలు ప్రారంభమయ్యాయి. గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈనెల 24 వరకూ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి.

కాగా, ఈనెల 26న నుంచి అర్హులకు రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయనుంది. గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేసింది. ఈ సర్వేలో చాలామంది తమకు రేషన్ కార్డులు లేవని ఎన్యూమరేటర్ల కు తెలిపారు. ఈ విషయాన్ని ఎన్యూమరేటర్లు పైఅధికారులకు చెప్పారు. అయితే తొలుత అంతా కులగణన సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తారని భావించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ కొత్తగా ఎన్నికైన సభ్యులు



**హైదరాబాద్ :** కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ కొత్తగా ఎన్నికైన సభ్యులు కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాప్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా ఆయన చాంబర్ లో పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కాకతీయ యూనివర్సిటీలో ఉన్న కొన్ని సమస్యల గురించిఉపకులపతి ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సకాలంలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ తీగల ప్రేమ్ సుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ వడ్డేపల్లి మధు, ప్రెసిడెంట్ డాక్టర్ సూత్రపు అనిల్, కన్వీనర్ మద్దిరాల మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పంతగాని చంద్రరావు, సెక్రటరీ డాక్టర్ నాగన్న,కొకన్వీనర్ లాపాక సురేష్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాశం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## తెలంగాణలో నేడు రెండోరోజు గ్రామసభలు

**హైదరాబాద్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, అర్హుల జాబితా ప్రకటన.. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల కోసం దరఖాస్తుల స్వీకరణ.. గత దరఖాస్తుదారుల్లో అర్హుల జాబితాను ప్రకటించనున్న అధికారులు.. ఈనెల 24 వరకు కొనసాగనున్న గ్రామసభలు

## మీసేవ సెంటర్ల పడి గాపులు...




**వరంగల్ :** గత రెండు రోజులుగా సిడిఎంఏ బర్త్ సెక్షన్ సర్వర్ పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు... మీసేవ సెంటర్ల పడి గాపులు...

## చుట్టుముట్టిన పొగ మంచు.. విధుల్లో పోలీసులు



**చెన్నారావు పేట:** క్రమశిక్షణకు మారుపేరైన పోలీసులు మరోమారు తమ క్రమశిక్షణ చాటుకున్నారు. ఉదయం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో దట్టమైన పొగమంచు కమ్ముకొని చలిగాలులు వీస్తున్నా పోలీసులు మాత్రం వీటిని లెక్కచేయకుండా విధులు నిర్వహించేందుకు పోలీస్ స్టేషన్‌కు తరలి వచ్చారు. పొగ మంచు తమను చుట్టు ముట్టినా రోల్ కాల్ పోలీసులు హాజరవడం ప్రజలకు ఆసక్తి కలిగించింది.

## హనుమకొండ అదాలత్ వద్ద ఆటో డ్రైవర్ హత్య



**హనుమకొండ :** హనుమకొండ అదాలత్ వద్ద ఆటో డ్రైవర్ హత్య. మృతుడు మడికొండకు చెందిన మాచర్ల రాజ్ కుమార్ గా గుర్తించిన స్థానికులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టిన సుబేదారి పోలీసులు.హత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

## పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎల్కతుర్తి నూతన ఎస్.ఐ



**ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందు బాటులో వుంటూ,నీతి,నిజాయితీతోపనిచేయాలని పోలీస్ కమిషనర్ నూతన ఎస్.ఐ కి సూచించారు.

## 807కిలోల గంజాయిని దహనం చేసిన పోలీసులు



**వరంగల్ :** తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని దహనం చేశారు. 32కేసుల్లో స్వాధీనం చేసుకున్న దాదాపు రూ. 2. 1కోట్ల విలువ గల 807కిలోల గంజాయిని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, అదనపు డీసీపీ రవి ఆధ్వర్యంలో కాజీపేట మండలం అమ్మవారిపేట శివారు ప్రాంతంలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీస్లో గంజాయిని దహనం చేశారు.

## స్కూల్ విద్యార్థులకు ఓరింటేషన్ ప్రోగ్రాం



**వరంగల్ జిల్లా...**వరంగల్ ఉర్సు గుట్ట రోడ్ లోని నాని గార్డెన్స్ లో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు ఓరింటేషన్ ప్రోగ్రాం.కార్యక్రమంలో పాల్గొన్న వేద గురువు, ఉపదేశకుడు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామిరాబోయే పదవ తరగతి విద్యార్థుల ఎగ్జామ్ పై ఓరెంటేషన్ ప్రసంగాన్ని ఇచ్చిన రామానుజ చిన్న జీయర్ స్వామి

## కుటుంబ క్షేమం కోసమైన హెల్మెట్ ధరించి వాహనం నడపండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ :** మీ కుటుంబం క్షేమం కోసమైన ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకోని రోడ్డు రవాణా శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసి బైక్ ర్యాలీకి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా హాజరయి ఈ ర్యాలీలో పాల్గోన్నారు. ఈ ర్యాలీని పరిపాలన విభాగం అదనపు డిసిపి రవి పచ్చ జెండా పూపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సి వుంటుందని. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని. హెల్మెట్ ధరించడం అలవాటుగా మార్చుకోవాలని. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధికంగా తలకు గాయాలు అయి వాహనదారుడు మరణిస్తున్నాడని. ప్రతి వాహన దారుడు క్షేమంగా వారి గమ్య స్థానాలకు చేరుకోవడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, మీ అధారపడి జీవిస్తున్న మీ కుటుంటుంబ కోసమైన ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపడం అవసరమని తెలియజేసారు.

ఈ కార్యక్రమములో జిల్లా రవాణాశాఖాధికారి పుప్పాల శ్రీనివాస్, అదనపు డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యనారయణ,నాగయ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ ,పోలీసుశాఖ చెందిన అధికారులు సిబ్బంది పాల్గోన్నారు.

## క్షయ నిర్మూలన అవగాహనా సదస్సు

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా - సురేష్ రెడ్డి



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -22(న్యూస్ 9):** మంథని పోచమ్మ వాడలో బుధవారం మండల వైద్యాధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన క్షయ నిర్మూలన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న మంథని మున్సిపల్ చైర్పర్సన్, మెడికల్ ఆఫీసర్ సృజన్ మాట్లాడుతూ... రెండు వారాలు మించిన దగ్గు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, సాయంత్రం జ్వరం వంటి సమస్యలు ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. ప్రతీ ఒక్కరూ పోషకాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొట్ట పద్మ - రమేష్, నక్క నాగేంద్ర - శంకర్, ఎం పి హెచ్ ఓ శ్రీనివాస్, డాక్టర్ శంకరమ్మ సూపర్వైజర్, టిబి సూపర్వైజర్ వరలక్ష్మి, ఎంఎల్ హెచ్.పి శ్రావణి, ఉమాదేవి,ఏఎన్ఎం స్వప్న,శ్వేత ఆశా వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్ పేయ్ శత జయంతి ఉత్సవాలు






**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -22(న్యూస్ 9):** మంథని విద్యార్థి యువత ఆధ్వర్యం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి శత జయంతి వేడుకలను ఈనెల 26 నుంచి ప్రారంభిం చను న్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో కొండేల మారుతి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో నిర్వహించే మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లో బుధవారం ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలతో రక్త దాన శిబిరాలు, చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో అటల్ బిహారీ వాజపేయి అభిమానులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత కొండపాక సత్య ప్రకాష్, రామగుడు మారతి పాల్గొన్నారు.

## రెండవ రోజు 10 గ్రామపంచాయతీలలో గ్రామసభలు

### మంథని ఎంపీడీవో...



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -22( న్యూస్ 9):**ప్రజా పాలన లో భాగంగా బుధవారం రెండవ రోజు 10 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించడం జరిగింది. మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి ఆది రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి కన్నాల, దుబ్బ పెల్లి గ్రామ సభలలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటాపూర్ గ్రామసభలో, బిట్టుపల్లి గ్రామపంచాయతీలో మండల పంచాయతీ అధికారి, ఏపీ ఓ గారెలు గ్రామ సభలలో పాల్గొనడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల కొరకు 562, రేషన్ కార్డుల కొరకు 426, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 453, రైతు భరోసా కోసం 47 నూతనంగా ఆర్జీదారులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని ఎంపీడీవో ఒక ప్రకటనలో తెలిపారు.

## గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా - సురేష్ రెడ్డి



**మంథని, జనవరి -22( న్యూస్ 9):** గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా- సురేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా- సురేష్ రెడ్డి గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆమె వివరించారు.విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23వ తేదీన ఉంటుందని తెలిపారు.గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఆమె వివరించారు. విద్యార్థులకు మెనూ చార్జీలు పెంచడం వల్ల పౌష్టికమైన ఆహారం అందుతున్నట్లు ఆమె తెలిపారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో మంథని డిప్యూటీ తహసీల్దార్ గిరి, ఏడిఏ అంజని మిశ్రా, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వికె రవి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని సాంఘిక సంక్షేమ గురుకుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలందరి కీ రేషన్ కార్డులు

### సమన్వయం తో అర్హులైన లబ్దిదారులను అధికారులు ఎంపిక చేయాలి
### 29 వ డివిజన్ వార్డ్ సభ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ జనవరి 22 (న్యూస్ 9)**రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతుందని,ఈ పథకాల వివరాలు డివిజన్ లో ప్రజలకు తెలియచేసి మీ అభిప్రాయాలను సేకరించడానికి ఈ వార్డ్ సభను ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ 29 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వార్డ్ సభలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుందని,ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని స్వీకరించి పరిశీలిస్తామని,కొత్తగా ఎవరైనా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే ప్రజాపాలన సేవా కేంద్రా లలో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు.ఇల్లు కట్టుకునే%శీ%దుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా, స్థలం లేని వారిది రెండవ జాబిత తయారు చేయడం జరిగిందని,ప్రజాపాలనాలో దరఖాస్తు చేయని వారు చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు మున్సిపాల కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.అర్హులైనందరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు.వరంగల్ మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్ లపై నిర్వహిస్తున్న వార్డ్ సభలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆరు గ్యారంటీ లను పక్కగా అమలు చేసి తీరుతాం. ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలుఅర్హులైనందరి కి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ బుద్ధా జగన్, డివిజన్ అద్యక్షుడు ఓరుగంటి పూర్ణ, ఏం డి బురా?న్, సౌరం బాలకృష్ణ, వంగ రమ, కే పద్మ, బూర సురేష్, అర్ఫాన్, కే అరుణ, కే నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీకర్ కేసులో అందరి వాదనలు వింటాం

### బెంగాల్ సర్కార్ పిటిషన్‌పై సిల్దా కోర్టు వెల్లడి - కేసును సోమవారానికి వాయిదా

**కోల్‌కతా,జనవరి22:** ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించిన క్రమంలో.. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్ రాయ్, సీబీఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై సోమవారం విచారణ జరుపుతామని తెలిపింది.కాగా, ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సీబీఐ వ్యతిరేకించింది. కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని.. ఇందులో జోక్యం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ. 17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

**మంత్రాలయం,జనవరి22:** కర్ణాటకలో రోడ్డు ప్రమాదం జరిగింది. కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన విద్యార్థుల వాహనం బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, ముగ్గురు విద్యార్థులు మృతిచెందారు. మంగళవారం రాత్రి మంత్రాలయం నుంచి వేదపాఠశాల విద్యార్థులు కర్ణాటకలోని హంపి క్షేత్రానికి బయల్దేరారు. అక్కడ నరహరి తీర్థుల ఆరాధనకు 14 మంది విద్యార్థులతో వాహనం బయల్దేరింది. ఈ క్రమంలో సింధనూరు సమీపంలో వాహనం బోల్తాపడింది. డ్రైవర్ శివ, ముగ్గురు విద్యార్థులు అభిలాష, హైవదన, సుజేంద్ర అక్కడికక్కడే మృతిచెందారు. మరికొందరు విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను సింధనూరు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదం వార్త దిగ్భ్రాం÷-రతిని, తీవ్ర ఆవేదనను కలిగించిందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. హంపికి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో ప్రమాదానికి గురైన వారికి అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతి చెందిన వేద విద్యార్థుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. కర్ణాటక రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా వాసుల మృతిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## తులం బంగారం ఎప్పుడిస్తారని ప్రజలు అడుగుతున్నారు : ఎమ్మెల్యే తలసాని



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఎప్పుడిస్తారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. బుధవారం సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో 108 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తులం బంగారం కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.ఎన్నికల ముందు తులం బంగారం ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది దాటినా తులం బంగారం ఇవ్వడం లేదు. ఇచ్చిన హామీని ఎప్పుడు నిలుపుకుంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత విధానాలపై బీఆర్ఎస్ పార్టీ తరఫున నిరంతరం పోరాడుతామన్నారు.

## ప్రజా పాలన సభలు అంతా బోగస్ : ఎమ్మెల్సీ రవీందర్‌రావు



**మహబూబాబాద్ :** ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేసింది. ప్రజా పాలన సభలు అంతా బోగస్ అని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మండిపడ్డారు. మహబూబాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పనికి మాలిన సభల కోసం కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా అవుతుందన్నారు. 13 నెలలు గడిచినా రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని ఆరోపించారు. నాటి సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా పథకాలను అన్ని వర్గాలకు అందించిన గొప్ప నాయకుడని ప్రశంసించారు.కానీ, నేటి కాంగ్రెస్ పాలకులు పార్టీ ఆధారంగా పథకాలను రూపకల్పన చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి లాంటి మూర?పు ముఖ్యమంత్రిని ప్రజలు వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నారనన్నారు. ఒక్క పథకాన్ని ఐనా సరిగ్గా అమలు పర్చవా రేవంత్ రెడ్డి అని సూటిగా నిలదీశారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలు దరఖాస్తులు ఇవ్వడానికే సమయం సరిపోవడం లేదు. బీఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కూనీ చేస్తున్నదని మండిపడ్డారు.

## ఏపీలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల తేదీలు విడుదల




**అమరావతి :** ఏపీలో గ్రూప్–1 ఉద్యోగాల నియమాకం కోసం మెయిన్స్ పరీక్షల తేదీలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. మే 3 నుంచి 9వ తేదీ వరకు ఎగ్జామ్స్ నిర్వహించనుంది. ప్రిలిమ్స్‌లో 4,496 మంది అభ్యర్థులు అర్హత సాధించగా వారిలో 1:50 చొప్పున అభ్యర్థులను మెయిన్స్?కి ఎంపిక చేసింది.2023 డిసెంబర్?లో అప్పటి వైసీపీ ప్రభుత్వం 89 గ్రూప్?–1 ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చింది. 2024 మార్చి 17న ప్రిలిమ్స్ ఎగ్జామ్స్‌ను నిర్వహించింది. వైసీపీ సర్కార్ ఎన్నికల సమయంలో హడావుడిగా ప్రిలిమ్స్ నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, మెయిన్స్ పరీక్ష రాసేందుకు తగిన గడువును ఇవ్వాలని కమిషన్‌ను పలువురు అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు .విశాఖపట్నం, విజయవాడ తిరుపతి, అమలాపురంలో మెయిన్స్ పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ పరీక్షలను డిస్క్రిప్టివ్ టైప్?లో నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ ఇన్‌చార్జి కార్యదర్శి ఐ . నరసి ంహమూర్తి తెలిపారు. మెయిన్స్ ప్రశ్నాపత్రాన్ని ట్యాబ్‌లలో పొందుపరచి ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## 76కి పెరిగిన స్కీ రిసార్ట్ మృతుల సంఖ్య.. కొనసాగుతున్న సహాయక చర్యలు



**టర్కీ :**వాయువ్య టర్కీ ప్రముఖ స్కీ రిసార్ట్ హోటల్‌లో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ అగ్నిప్రమాద ఘటనలో మరణించిన వారి సంఖ్య 76కి పెరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గాయపడిన దాదాపు 51 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్ట్‌లోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హోటల్ రెస్టారెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హోటల్‌లో ఉన్నారు.

## కర్ణాటకలో ఘోర ప్రమాదం.. ట్రక్ బోల్తాపడి పది మంది దుర్మరణం..




**కర్ణాటక:**కర్ణాటకలో బుధవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. యల్లాపుర సమీపంలో ట్రక్కు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో పది మంది దుర్మరణం పాలయ్యారు. మరో 15 మంది గాయపడ్డారు. మృతులు, క్షతగాత్రులు సావనూర్ నుంచి యల్లాపుర సంతకు పండ్లను విక్రయించేందుకు వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగింది. ఉత్తర కన్నడ జిల్లాలోని సావనూర్ హుబ్బళి రహదారిపై అటవీ ప్రాంతం మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ట్రక్కు డ్రైవర్ మరొక వాహనానికి దారి ఇచ్చే ప్రయత్నంలో వాహనం అదుపు తప్పి లోయలోకి దూసుకువెళ్లిందని తెలిపారు. ప్రమాదంలో 10 మంది అక్కడికక్కడే మరణించగా.. మరికొందరు గాయపడ్డారు. క్షతగాత్రులను హుబ్బలిలోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## యుద్ధ క్షేత్రాలను తలపిస్తున్న గ్రామసభలు.. ఇల్లు రాలేదని అడిగితే కొడుతున్న కాంగ్రెస్ నాయకులు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభలు వార్డు సభలు రసాభాసాగా మారుతున్నాయి. ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రజలు తరమి తరిమి కొడుతున్నారు. అనర్హుల ఎంపిక, అధికారుల నిర్లక్ష్య, కాంగ్రెస్ నాయకుల దాడులతో గ్రామ సభలు కాస్తా యుద్ధక్షేత్రాలను తలపిస్తున్నాయి. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామ సభలు, వార్డు సభలు రెండో రోజు కూడా గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. ప్రభుత్వ హామీలపై ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు.

# పెదవులు బాగా పగులుతున్నాయా.. అయితే ఈ చిట్కాలను పాటించండి..!



**హైదరాబాద్ :** సాధారణంగా చాలా మందికి చలికాలంలో పెదవులు పగులుతుంటాయి. అయితే కొందరికి ఈ సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది. పెదవులు పగిలి అంద విహీనంగా కనిపిస్తు ంటాయి. దీంతో నలుగురిలోనూ తిరగలేకపో తుంటారు. పెద వులు పగలడం అన్నది సహజంగానే జరిగే ప్రక్రియే అయి నప్ప టికీ కొందరికి ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పెద వులు మంటగా అనిపిస్తాయి. కొందరికి రక్తం కూడా వస్తుం టుంది. అయితే ఇందుకు ఖరీదైన చికిత్స తీసుకోవాల్సిన పని లేదు. ఎలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం లేదు. మన ఇంట్లో ఉండే పలు సహజసిద్ధమైన పదార్థాలను వాడితే చాలు, పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు అందంగా మారుతాయి. ఇక అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.కొబ్బరినూనె..పగిలిన పెదవులను అందంగా మార్చేందుకు కొబ్బరినూనె ఎంతగానో పనిచేస్తుంది. కొబ్బరి నూనెను రాత్రి పూట పెదవులకు రాయాలి. మరుసటి రోజు ఉదయం గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది. కొబ్బరినూనెలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. ఈ నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పగిలిన పెదవులకు మరమ్మత్తులు చేస్తాయి. దీంతో పొడిబారడం కూడా తగ్గుతుంది. పెదవులు అందంగా మారి కాంతివంతంగా ఉంటాయి. అలాగే పగిలిన పెదవుల సమస్య నుంచి బయట పడేందుకు తేనె కూడా అద్భుతంగా పనిచేస్తుంది. తేనెలో సహజసిద్ధమైన హీలింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల పెదవులకు తేమ లభిస్తుంది. చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది. తేనెనుపెదవులకు రాసి కొన్ని నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 3 సార్లు చేస్తుంటే పగిలిన పెదవులు మళ్లీ సాధారణ స్థితికి వస్తాయి. పెదవులుగా తేమగా ఉండి అందంగా కనిపిస్తాయి.కలబంద గుజ్జు..కలబంద గుజ్జును కూడా పగిలిన పెదవులపై రాస్తుండవచ్చు. దీంతో పెదవులకు కావల్సిన తేమ లభిస్తుంది. కలబంద గుజ్జు పెదవులకు తేమను, చల్లదనాన్ని అందిస్తుంది. కలబందలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు పగిలిన పెదవులను తిరిగి సాధారణ స్థితికి తీసుకువస్తాయి. రోజూ పెదవులకు కలబంద గుజ్జును రాస్తుంటే ఫలితం ఉంటుంది. అలాగే పెదవులకు నెయ్యిని కూడా రాయవచ్చు. ఇది చర్మానికి తేమను, కాంతిని అందిస్తుంది. కొద్దిగా నెయ్యి తీసుకుని పెదవులకు రాసి కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజుకు 2 సార్లు చేస్తుండాలి. దీంతో పగిలిన పెదవులు తిరిగి పూర్వ స్థితికి వస్తాయి. పెదవులను సంరక్షించడంలో నెయ్యి అద్భుతంగా పని చేస్తుంది. ఇది చర్మానికి మరమ్మత్తులు చేస్తుంది.కీరదోస..మీ పెదవులు పగిలిపోయి బాగా ఇబ్బంది పెడుతుంటే కీరదోసను కూడా ఉపయోగించవచ్చు. కీరదోస ముక్కలను పెదవులను సున్నితంగా మసాజ్ చేస్తుండాలి. కనీసం 5 నిమిషాల పాటు ఇలా చేయాలి. ఇలా రోజుకు కనీసం 3 సార్లు చేస్తుండాలి. దీంతో పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులకు తేమ లభిస్తుంది. అవి మృదువుగా కాంతివంతంగా మారుతాయి. కీరదోసలో నీటి శాతం ఎక్కువ కనుక పెదవులకు తేమ లభించి అందంగా మారుతాయి. అలాగే గులాబీ పువ్వులను పేస్ట్‌లా చేసి దాన్ని పెదవులకు రాస్తుండాలి. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుంటే పెదవులు పగలడం తగ్గుతుంది. పెదవులు అందంగా పింక్ రంగులోకి మారుతాయి.కాంతివంతంగా కనిపిస్తాయి. ఇలా పలు ఇంటి చిట్కాలను పాటిస్తే పెదవులు పగలడాన్ని తగ్గించుకోవచ్చు. పెదవులు అందంగా కూడా కనిపిస్తాయి.

# వేపాకులను అంత తేలిగ్గా తీసుకోకండి.. వీటితో ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో తెలిస్తే షాకవుతారు..!




**హైదరాబాద్ :** పూర్వకాలం నుంచి మన పెద్దలు కొన్ని విషయాలను చెబుతూ వస్తున్నారు. కానీ మనమే వాటిని సరిగ్గా పాటించడం లేదు. వేప చెట్టు లేని ఊర్లో ఉండకూడదు అని అంటుంటారు. అది అక్షరాలా సత్యం అని చెప్పవచ్చు. ఎందుకంటే వేప చెట్టు మనకు ఆరోగ్య ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.మొటిమల సమస్యకు..ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపు దనం తగ్గుతుంది. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది.గాయాలు, పుండ్లకు..వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. శిరోజాల ఆరోగ్యానికి..శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది.దంతాలు, చిగుళ్లకు..వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోముకుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో ప్రయోజనాలను పొందవచ్చు.

# సైఫ్ అలీఖాన్‌తో లింకున్న 15000 కోట్ల విలువైన ప్రాపర్టీ జప్తునకు ప్రభుత్వం రెడీ !




**భోపాల్:** పటౌడీ ఫ్యామిలీకి చెందిన సుమారు 15000 కోట్ల ప్రాపర్టీ స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం రెఢీ అవుతున్నట్లు తెలుస్తోంది. పటౌడీ ఫ్యామిలీ వంశస్థుడైన బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు ఆ ప్రాపర్టీతో లింకు ఉన్నది. ఇటీవల మధ్యప్రదేశ్ హైకోర్టు ఆ ఆస్తులపై కీలక తీర్పు వెలువరించింది. పటౌడీ ఆస్తులపై 2015లో విధించిన స్టేను ఎత్తివేస్తూ మధ్యప్రదేశ్ కోర్టు తీర్పును ఇచ్చింది. దీంతో 1968 నాటి ఎనిమీ ప్రాపర్టీ యాక్టు ప్రకారం పటౌడీ కుటుంబ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశాలు ఉన్నాయి.హీరో సైఫ్ అలీ పూర్వీకులకు చెందిన ఆస్తుల్లో.. ఫ్లాగ్ స్టాఫ్ హౌజ్ ఉన్నది. ఇక్కడే సైఫ్ తన బాల్యాన్ని గడిపాడు. నూర్ ఉస్ సాహెబ్ ప్యాలెస్, దార్ ఉస్ సలామ్, బంగ్లా ఆఫ్ హబీబ్, అహ్మదాబాద్ ప్యాలెస్, ఖోఫిజా ప్రాపర్టీలు కూడా ఉన్నాయి. మధ్యప్రదేశ్ హైకోర్టు జస్టిస్ వివేక్ అగర్వాల్ ఈ కేసులో తీర్పును ఇస్తూ.. ఎనిమీ ప్రాపర్టీ యాక్టు ప్రకారం సంబంధిత వ్యక్తులు 30 రోజుల్లోగా పిటీషన్లు దాఖలు చేసుకోవచ్చు అని తెలిపారు.దేశ విభజన తర్వాత పాకిస్థాన్‌కు వలస వెళ్లిన వారి స్థిర ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ఎనిమీ ప్రాపర్టీ యాక్టు ప్రకారం స్వాధీనం చేసుకునే అవకాశం ఉన్నది. అయితే భూపాల్‌కు చెందిన చివరి నవాబు హమీదుల్లా ఖాన్‌కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆయన పెద్ద కుమార్తె అబిదా సుల్తాన్ 1950లో పాకిస్థాన్‌కు వెళ్లిపోయింది. రెండవ కుమార్తె సాజిదా సుల్తాన్ ఇండియాలోనే ఉండిపోయింది. నవాబ్ ఇఫ్తికర్ అలీఖాన్ పటౌడీని ఆమె పెళ్లి చేసుకున్నది. దీంతో పటౌడీ ఆస్తులకు ఆమె చట్టపరమైన వారసురాలయ్యారు.సాజిదా సుల్తాన్ మనువడే సైఫ్ అలీ కాన్. అయితే పటౌడీ ప్రాపర్టీల్లో కొంత షేర్ ఇప్పుడు సైఫ్‌కు వస్తుంది. అయితే అబితా సుల్తాన్ వలస వెళ్లడం వల్ల.. ఆ ప్రాపర్టీని ఎనిమీ ప్రాపర్టీగా భావిస్తూ.. దాన్ని ప్రభుత్వం జప్తు చేసే అవకాశాలు ఉన్నాయి. 2019లో సాజిదా సుల్తాన్‌ను చట్టపరమైన వారసురాలిగా గుర్తించినా.. తాజా తీర్పుతో ఫ్యామిలీ ప్రాపర్టీ వివాదం మళ్లీ మొదటికి వచ్చినట్లు అయ్యింది. ✓ంవత్సరాలకు చెందిన ప్రాపర్టీ ఓనర్‌షిప్ రికార్డులను పరిశీలించనున్నారు. ఆ భూములపై ఉంటున్నవారిని కిరాయిదారులుగా ట్రీట్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల పటౌడీ ప్రాపర్టీల్లో ఉంటున్న సుమారు లక్షన్నర నివాసితులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం ఆ భూముల్ని లాక్కునే ఛాన్సు ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

# ఆకాశంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతం.. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు




**హైదరాబాద్ :** ఆకాశంలో ఓ అద్భుతమైన ఖగోల దృశ్యం ఆవిష్కృతమైంది సౌర వ్యవస్థలోని ఆరు గ్రహాలు అంగారక, బృహస్పతి, యూరేనస్, నెప్ట్యూన్, శుక్రుడు, శని గ్రహాలు ఒకే సరళరేఖపైకి వచ్చాయి. ఇది ఓ అందమైన ప్లానెట్ పరేడ్‌గా కన్పించింది. ఈ ప్లానెట్ పరేడ్‌లో ఒకే వరుసలోకి వచ్చిన శని, బృహస్పతి, అంగారక, శుక్రుడు గ్రహాలు ఎలాంటి ప్రత్యేక పరికరాలను ఉపయోగించకుండానే మన కళ్లతో స్పష్టంగా కనిపించాయి. అయితే నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు మాత్రం టెలిస్కోప్ ద్వారానే సాధ్యమైంది. ఇది జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే జరిగే అద్భుతం అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనిని 'పరేడ్ ఆఫ్ ప్లానెట్స్', 'గ్రహాల కవాతు'గా పిలుస్తున్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రఘురామ కేసులో కీలక పరిణామం.. తులసిబాబు ప్రమేయం లేదా?

గుంటూరు : దీంతో రఘురామ గుండెపై కూర్చొని పిడిగుద్దులు గుద్దిన వారు ఎవరనే అనుమానం మళ్లీ మొదలైంది. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కేసులో కీలక ట్విస్టు చేటుచేసుకుంది. రఘురామను కస్టోడియల్ టార్చర్ సమయంలో తాను లేనంటూ నిందితుడు, టీడీపీ నేత కామేపల్లి తులసిబాబు వాదిస్తున్నారు. దీంతో రఘురామ గుండెపై కూర్చొని పిడిగుద్దులు గుద్దిన వారు ఎవరనే అనుమానం మళ్లీ మొదలైంది. తనకు బెయిల్ ఇవ్వాల్సిందిగా కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నిందితుడు తులసిబాబు తన ఎత్తు, బరువు ఆధారంగా అపోహ పడుతున్నారని, రఘురామ ఆరోపణల్లో నిజం లేదని కోర్టుకు నివేదించారు. డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఎంపీగా ఉన్నప్పుడు ఆయనపై రాజద్రోహం కేసు నమోదైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రఘురామను కస్టోడియల్ టార్చర్ పెట్టారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించింది. ఒంగోలు ఎస్పీ దామోదర్ విచారణాధికారిగా వ్యవహరిస్తున్న ఈ కేసులో అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయపాల్



ను ప్రధాన నిందితుడిగా ఆరోపిస్తూ అరెస్టు చేశారు. ఇక రఘురామ రాజు కస్టడీలో ఉండగా, ముగ్గురు వ్యక్తులు ముసుగులు ధరించి వచ్చి దాడి చేశారని ఫిర్యాదు చేశారు. ఇలా ముసుగు ధరించిన వారిలో ఒకరు అప్పటి సీఐడీ చీఫ్ సునీల్ కుమార్ ప్రధాన అనుచరుడు కామేపల్లి తులసిబాబుగా రఘురామ ఆరోపించారు. దీనిపై దర్యాప్తు చేసిన విచారణాధికారి దామోదర్ జనవరి 8న నిందితుడు తులసిబాబును విచారించి అరెస్టు చేశారు. అప్పటి నుంచి గుంటూరులోని జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న తులసిబాబు కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. రఘురామపై దాడి చేసినట్లు తనను అనుమానిస్తూ అరెస్టు చేశారని, వాస్తవానికి తనకు ఈ కేసుకు సంబంధం లేదని తన లాయర్ల ద్వారా కోర్టుకు తెలిపారు. తన ఎత్తు, బరువును దృష్టిలో పెట్టుకుని అపోహ పడుతున్నారని కోర్టుకు నివేదించారు. రఘురామ కేసుతో తమ క్లైయింటుకు సంబంధం లేదని తులసిబాబు న్యాయవాదులు వాదించారు. తులసిబాబు వాదన ప్రకారం కోర్టు విచారించి తగిన నిర్ణయం తీసుకోనుంది. ఈ కేసులో తులసిబాబుకు వ్యతిరేకంగా పోలీసులు సమర్పించే ఆధారాలే కీలకంగా మారనున్నాయి. తులసిబాబు వాదనతో ఏకీభవించి కోర్టు బెయిల్ ఇస్తే.. కేసు కీలక మలుపు తిరిగే అవకాశం ఉందంటున్నారు. తులసిబాబుకు బెయిల్ లభిస్తే రఘురామపై దాడి చేసిన ముసుగు వ్యక్తులు ఎవరన్న కోణంలో పోలీసులు మళ్లీ విచారించాల్సి ఉంటుందని అంటున్నారు.


# టాప్ 10 ఇండియన్ గ్లోబల్ లీడర్లు వీరే.. మొదటి స్థానంలో తెలుగోడు




అమెరికా:భారత సంతతికి చెందిన జాబితాలో మైక్రోసాఫ్ట్ ఛైర్మన్ సీఈవో సత్య నాదెళ్ల అగ్రస్థానంలో నిలిచారు. తెలుగోడి సత్తా ప్రపంచానికి తెలిసే జాబితా ఒకటి విడుదలైంది. భారతదేశం వెలువల రాణిస్తున్న భారత సంతతికి చెందిన జాబితాలో మైక్రోసాఫ్ట్ ఛైర్మన్ సీఈవో సత్య నాదెళ్ల అగ్రస్థానంలో నిలిచారు. తర్వాతి స్థానంలో సుందర్ పిచాయ్.. నీల్ మోహన్ తదితరులు ఉన్నారు. తొలిసారి హెచ్ఎస్ బీసీ హురున్ గ్లోబల్ ఇండియన్స్ లిస్ట్ 2024 జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రపంచంలో భారతీయ మూలాలు ఉన్న వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్న టాప్ 200 కంపెనీల జాబితాను హురున్ ప్రకటించింది. కనీసం రూ.8600 కోట్ల మార్కెట్ విలువ ఉన్న కంపెనీలను పరిగణలోకి తీసుకుంది. ఈ కంపెనీల మార్కెట్ విలువ కలిపితే 10 లక్షల కోట్ల డాలర్లకు దరిదాపుల్లో నిలిచింది. ఈ 200 సంస్థలకు 226 మంది సీఈవోలు. .ఎం డీలు.. వ్యవస్థాపకులున్నారు. వీరంతా భారత్ వెలుపల ఉన్న భారతీయ సంతతి వ్యక్తులే. టాప్ 10లో నిలిచిన ప్రముఖుల్ని చూస్తే.. పేరు – సంస్థసత్య నాదెళ్ల : మైక్రోసాఫ్ట్సుందర్ పిచాయ్ : ఆల్ఫాబెట్నీల్ మోహన్ : యూట్యూబ్థామస్ కురియన్ : గూగుల్ క్లౌడ్శంతను నారాయణ్ : అడోబ్సంజీవ్ లాంబా : లిండేవసంత నరసింహన్ : నొవార్టిస్అరవింద్ క్రిష్ణ : ఐబీఎమ్విమల్ కపూర్ : హనీవెల్కెవిన్ లోబో : స్ట్రైకర్టాప్ 10లో తెలుగు ప్రాంతాలకు చెందిన వారు మొత్తం ముగ్గురు ఉండగా.. వారిలో సత్య నాదెళ్ల.. అరవింద్ క్రిష్ణ ఏపీకి చెందిన వారు కాగా.. శంతను నారాయణ్ తెలంగాణకు చెందిన వారిగా పేర్కొన్నారు. మొత్తం200 మందిలో ఐటీ రంగానికి చెందిన వారు 87 మంది ఉంటే.. ఆర్థిక సేవలకు చెందిన రంగాలకు 24 మంది.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 21 మంది ఉన్నారు. ఈ 200 మందిలో 79 శాతం (172 మంది) ఉండగా.. బ్రిటన్ లో 5 శాతం (11 మంది).. యూఏఈలో 4 శాతం (9 మంది) ఉన్నారు. ఈ 200 మందిలో అత్యధికంగా కాలిఫోర్నియాలో ఉంటున్నారు. 92 మంది కాలిఫోర్నియాలో ఉండగా.. న్యూయార్క్ లో 17 మంది ఉన్నారు. మాసాచుసెట్స్ 9 మంది.. టెక్సాస్ లో 9 మంది.. వాషింగ్టన్ లో ఆరుగురు ఉన్నట్లుగా నివేదిక వెల్లడించింది. ఈ నివేదికలో పేర్కొన్న ముఖ్యాంశాల్ని చూస్తే..– అత్యంత ప్రభావవంత మహిళగా ఛానల్ గ్లోబల్ సీఈవో లీనా నాయర్ నిలిచారు.– జాబితాలో ఉన్న 101 మంది ప్రవాసులు హురున్ గ్లోబల్ ఇండియన్స్ రిచ్ లిస్టులో ఉన్నారు. అందులో మిత్తల్ ఫ్యామిలీ మెంటర్లు రూ.1.84 లక్షల కోట్ల సంపదతో తొలి స్థానంలో ఉన్నారు. గోపీచంద్ హిందుజా కుటుంబీకులు రూ.1.78 లక్షల కోట్లతో తర్వాతి నిలిచారు. రూ.31,100 కోట్ల సంపదతో అరబిందో ఫార్మా సహ వ్యవస్థాపకుడు పీవీ రామ్ ప్రసాద్ రెడ్డి తొమ్మిదో స్థానంలో ఉన్నారు.– అత్యంత పిన్న వయస్కుడిగా కమ్యూర్ సహ వ్యవస్థాపకుడు కం సీఈవో తనయ్ టాండన్ (27 ఏళ్లు) నిలిచారు.– జాబితాలో మొత్తం వాల్యూలో అగ్రగామి 10 మంది నిర్వహిస్తున్న కంపెనీలవాటానే 73 శాతంగా ఉంది. జాబితాలోని వారిలో 57 శాతం మంది తొలితరం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలే. మిగిలిన వారు వృత్తి నిపుణులు.. వారసులు. ఈ జాబితాలో 12 మంది మహిళలు ఉన్నారు.
– మొత్తం జాబితాలో 62 శాతం మంది భారత్ లో అండర్ గ్రాడ్యుయేషన్ చదివిన వారే. 77 శాతం మంది అమెరికాలో పీజీ చేశారు. అండర్ గ్రాడ్యుయేషన్ లో ఐఐటీ మద్రాస్ నుంచి 14 మంది ఉన్నారు. పీజీ విషయంలో మంది ఉన్నారు.

# కిడ్నీ రాకెట్ గుట్టురట్టు.. ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు

హైదరాబాద్ : గుట్టుగా కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని నిర్వహిస్తున్న ఒక ఆసుపత్రిని అధికారులు సీజ్ చేశారు. గుట్టుగా కిడ్నీ రాకెట్ వ్యవహారాన్ని నిర్వహిస్తున్న ఒక ఆసుపత్రిని అధికారులు సీజ్ చేశారు. ఈ వ్యవహారంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ తోపాటు కొందరు ఉద్యోగులను మొదట పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత మరిన్ని ఆధారాలతో ఆసుపత్రిని సీజ్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదు నగర పరిధిలోని అల్కానంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చేస్తా చికిత్సలు నిర్వహిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించాలంటే తప్పనిసరిగా అనుమతి ఉండాలి. ఆరోగ్యశాఖ అనుమతులు లేకుండా ఈ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేస్తుండడం పట్ల పలువురు పోలీసులు కూడా ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులు నేపథ్యంలో రాచకొండ పోలీసులు, ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో విస్తు గొలుపే నిజాలు వెలుగు చూశాయి. ఇతర రాష్ట్రాల నుంచి కిడ్నీ దాతలను రప్పించడంతోపాటు రాష్ట్రంలోని వైద్యులను కూడా పిలిపించి కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను చేయిస్తున్నట్లు గుర్తించారు. ఇందుకోసం లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ అడ్డగోలు వ్యవహారాల ద్వారా



కోట్లాది రూపాయలను ఆసుపత్రి యాజమాన్యం గడించినట్లు అధికారులు గుర్తించారు. ఈ కిడ్నీ రాకెట్ వ్యవహారంలో కర్ణాటకకు చెందిన ఇద్దరు వ్యక్తులకు కిడ్నీ మార్పిడి చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు దానం చేసిన కిడ్నీలను కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్లు పోలీసులతోపాటు ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు. పోలీసులు కిడ్నీ దాతలు, రోగులను అంబులెన్స్ లో సికింద్రాబాద్లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేవలం ఆరు నెలల క్రితమే ఆసుపత్రిని ప్రారంభించారు. ఇద్దరు వైద్యులతో మైనర్ సర్జరీలు చేసేందుకు ఈ ఆసుపత్రికి అనుమతి ఉంది. ఆసుపత్రి నిర్వహణకు తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా కిడ్నీ మార్పిడి వంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడంతో పోలీసులు ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించి గుట్టు రట్టు చేశారు. ఈ ఆస్పత్రిపై దాడులు నిర్వహించిన అధికారులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సరూర్ నగర్) కృష్ణయ్య, రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి వెంకటేశ్వరరావుతోపాటు ఇతర అధికారులు ఉన్నారు. ఈ వ్యవహారంలో ఆస్పత్రి ఎండి సుమంత్ చారి, మరి కొంతమంది సిబ్బందిని పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిర్యాదు మేరకు సరూర్నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ ఆసుపత్రికి అందించిన అనుమతులు వివరాలను వెల్లడించారు. తొమ్మిది పడకలతో సాధారణ వైద్యశాల అందించేందుకు మాత్రమే అనుమతి ఉందని, కానీ కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారన్న ఫిర్యాదులతో ఈ దాడులు నిర్వహించి అసలు విషయాన్ని గుర్తించామన్నారు. ఈ వ్యవహారంపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో తనిఖీలు కోసం ఏర్పాటు చేసిన టాస్కోర్స్ సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి ఆదేశించారు.

# మహిళా ఓటర్లు ఎక్కువ.. తక్కువగా ఉండే రాష్ట్రాలివే!



అరుణాచల్ ప్రదేశ్:తాజాగా ఎన్నికల సంఘం రాష్ట్రాల వారీగా ఓటర్ల వివరాల్ని విడుదల చేసింది. ఈ క్రమంలో ఆ వివరాలతో ఈ నివేదికను సిద్ధం చేశారు. దేశంలోని మహిళా ఓటర్లకు సంబంధించిన ఆసక్తికర వివరాలతో ఎస్ బీఐ రీసెర్చ్ రిపోర్టు విడుదలైంది. ఇందులో రాష్ట్రాల వారీగా వెల్లడైన వివరాల్ని చూసినప్పుడు పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అధికంగా ఉండే రాష్ట్రాలు మాత్రమే కాదు.. పురుష ఓటర్లకు చాలా తక్కువగా మహిళా ఓటర్లు ఉన్న రాష్ట్రాలు ఉన్నాయి. తాజాగా ఎన్నికల సంఘం రాష్ట్రాల వారీగా ఓటర్ల వివరాల్ని విడుదల చేసింది. ఈ క్రమంలో ఆ వివరాలతో ఈ నివేదికను సిద్ధం చేశారు. పురుష ఓటర్లు.. మహిళా ఓటర్లకు మధ్య ఉన్న తేడాలు షాకిచ్చేలా ఉండటం గమనార్హం. దేశంలోని 12 రాష్ట్రాల్లో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఐదు రాష్ట్రాల్లో మాత్రం పురుష ఓటర్లు మహిళా ఓటర్లు సమానంగా ఉన్నారు. కేరళ.. అరుణాచల్ ప్రదేశ్ లలో ప్రతి వంది మంది పరుష ఓటర్లకు 109 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మేఘాలయ.. మణిపూర్.. గోవా రాష్ట్రాల్లో ప్రతి వంద మంది పురుష ఓటర్లకు 108 మంది.. ఏపీలో ప్రతి వంద మంది పురుష ఓటర్లకు 103 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. దేశ రాజధాని ఢిల్లీ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రాతినిధ్యం వహించే గుజరాత్ రాష్ట్రాల్లో మాత్రం ప్రతి వంది మంది పురుష ఓటర్లకు కేవలం 84 మంది మాత్రమే మహిళా ఓటర్లు ఉన్నట్లుగా రిపోర్టు వెల్లడించింది. దేశం మొత్తమ్మీదా చూస్తే పురుష ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. దేశం మొత్తమ్మీదా పురుష ఓటర్లు వర్సెస్ మహిళా ఓటర్ల లెక్కను చూస్తే.. ప్రతి వంద మంది పురుష ఓటర్లకు 95 మంది మహిళా ఓటర్లు ఉండటం గమనార్హం. పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు ఎక్కువగా ఉండే టాప్ 5 రాష్ట్రాలు.. అదే సమయంలో పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు అత్యంత తక్కువగా చూస్తే..

# బెంగాల్ ట్రైనీ డాక్టర్ కేసును విచారించనున్న సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ :దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య కేసును సుప్రీంకోర్టు బుధవారం విచారించనున్నది. ఈ కేసులో ఈ నెల 20న కోల్‌కతా కోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. నిందితుడు సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదు విధించింది. నిందితుడికి మరణశిక్ష విధించాలనే డిమాండ్ల మధ్య.. తాజాగా ఈ కేసును సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్నది. ఈ కేసులో దర్యాప్తు ప్రక్రియపై మృతురాలి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌ను సైతం సమీక్షించనున్నారు. దర్యాప్తులో సరిగా జరుగలేదని.. తమకు న్యాయం జరిగేలా కేసును మరింత నిశితంగా దర్యాప్తు చేయాలని కోరారు. గతేడాది ఆగస్టు 9న ఆర్‌జీ కర్ ఆసుపత్రిలోని సెమినార్ హాల్‌లో ట్రైనీ డాక్టర్ శవమై కనిపించింది. ఆ తర్వాత మరుసటి రోజే పోలీసులు సంజయ్ రాయ్‌ని అరెస్టు చేశారు. ఆ తర్వాత సీబీఐ కేసు విచారణ చేపట్టింది. సంజయ్ రాయ్ చివరకు దోషిగా నిర్ధారిస్తూ ఛార్జిషీట్ దాఖలు చేసింది. సుప్రీం కోర్టు ఈ కేసును సుమోటోగా తీసుకొని విచారించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా.. సంజయ్ రాయ్‌కి జీవిత ఖైదును విధిస్తూ సిల్దా కోర్టు న్యాయమూర్తి అనిర్బన్ దాస్ తీర్పును వెలువరించారు. అయితే, ఈ కేసు అరుదైన కేసు కిందకు రాదని అభిప్రాయపడ్డారు. కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. నిందితుడికి మరణ శిక్ష విధించాలంటూ అప్పీల్ చేయగా.. విచారణకు ఆమోదం తెలిపింది. మర వైపు బాధితురాలి తల్లిదండ్రులు కోర్టు తీర్పుపై అసహనం వ్యక్తం చేశారు. నిందితుడికి ఉరిశిక్ష విధించాలని స్పష్టం చేసింది.
నేరంలో భాగమైన మిగతా వారిని వదిలిపెట్టారని, ఇందులో కుట్ర ఉందని ఆరోపించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.

# ఏపీఎస్ఆర్టీసీకి ఆ ఒక్కరోజే రికార్డు స్థాయిలో రూ. 23.71 కోట్ల ఆదాయం




అమరావతి : సంక్రాంతి పండగ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ నడిపిన బస్సుల వల్ల రోజుకు రూ. 20 కోట్లు రికార్డుస్థాయిలో ఆదాయం చ్చిం ది. ఈనెల 20న ఒక్కరోజే రూ.23. 71 కోట్లు ఆర్జిం చడం ఏపీ చరిత్రలో ప్రథమమని ఆర్టీసీ ఎండీ,డీజీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. సాధారణ ఛార్జీలతోనే ఈ నెల 8 నుంచి 20 వరకు 11 రోజుల పాటు 9 వేల 97 ప్రత్యేక బస్సులు నడిపినట్లు ఆయన తెలిపారు. ఈ సీజన్?లో మరో మూడు రోజుల పాటు రోజుకు రూ.20 కోట్లకు పైగా ఆదాయం ఆర్జించినట్లు వివరించారు. సంక్రాంతి సీజన్ మొత్తంలో ప్రత్యేక బస్సుల ద్వారానే రూ. 21.11 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆర్టీసీ తెలిపింది. పండగ సీజన్?లో మొత్తం 7200 బస్సులు నడపాలని ముందుగా నిర్ణయించిన ఆర్టీసీ, ప్రయాణికుల రద్దీ వల్ల అంతకన్నా ఎక్కువగా 9097 ప్రత్యేక బస్సులను నడిపినట్లు వెల్లడించారు. రద్దీని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల బస్సులను కూడా వివిధ ప్రాంతాల్లో నడిపినట్లు ఆయన తెలిపారు. డ్రైవర్లు, కండక్టర్ల అంకిత భావం, కృషి ఫలితంగానే ఆర్టీసీ ఈ ఘనత సాధించిందని పేర్కొన్నారు. ఆర్టీసీని ఆదరించిన ప్రయాణికులందరికీ ఆర్టీసీ ఎండీ ప్రత్యేక దన్యావాదాలు తెలిపారు.


# కోల్ కతా రేలిప్ లో కొత్త మలుపు! యువ వైద్యురాలి డెడ్ బాడీ మీద మహిళ డీఎన్ఏ?




కోల్‌కతా :ఇదంతా ఒక ఎత్తు అయితే బాధితురాలు 'అభయ' హత్య కేసులో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన కోల్ కతాలోని ఆర్ జీకర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికోపై జరిగిన హత్యాచారం ఉదంతంలో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడి ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ రాయ్ ను చనిపోయే వరకు జైల్లోనే ఉండేలా యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు ఇవ్వటం.. దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం పెదవి విరిచారు. తాజాగా ఈ తీర్పుపై హైకోర్టు అప్పీలును కోరారు. మొత్తంగా ఈ కేసుకు సంబంధించి కోర్టు తీర్పుపై విమర్శలు భారీగా వస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తు అయితే బాధితురాలు 'అభయ' హత్య కేసులో కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో.. ఈ వ్యవహారంపై కొత్త చర్చ మొదలైంది. విచారణకు సంబంధించిన కొన్ని నివేదికలు వెలుగు చూడటంతో ఈ హత్యాచార ఉదంతంలో మరిన్ని కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ సమర్పించిన రిపోర్టును చూసినప్పుడు అత్యాచారానికి గురైన బాధితురాలి డెడ్ బాడీ మీద సంజయ్ రాయ్ డీఎన్ఏ 100 శాతం మేర ఉన్నట్లుగా గుర్తించారు. అదే సమయంలో కొద్ది శాతం మరో మహిళ డీఎన్ఏ కూడా ఉన్నట్లు తేలింది. ఇది సంజయ రాయ్ డీఎన్ ఏలో కలిసిందా? లేదంటే ఇంకేమైనా జరిగిందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. ఇదిప్పుడు కొత్త చర్చకు తెరతీసింది. మరోవైపు కోర్టు తీర్పుపై పెదవి విరిచిన మమతా సర్కారు.. దీనిపై అప్పీలుకు హైకోర్టును ఆశ్రయించగా.. అందుకు ఓకే చెప్పింది. ఈ కేసు విచారణను మరింత లోతుగా సాగాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తుందని చెప్పాలి.

# డెహ్రాడూన్ టూర్ లో గుండెపోటుకు గురైన సికింద్రాబాద్ ఎమ్మెల్యే

డెహ్రాడూన్:డెహ్రాడూన్ టూర్ కు వెళ్లిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే.. సీనియర్ బీఆర్ఎస్ నేత



పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురయ్యారు. డెహ్రాడూన్ టూర్ కు వెళ్లిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే.. సీనియర్ బీఆర్ఎస్ నేత పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 18న ఆయన అక్కడకు వెళ్లారు. సరదాగా సాగుతున్న వారి టూర్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం ఆయనకు ఛాతీలో ఇబ్బందిగా అనిపించగా.. హుటాహుటిన అక్కడకు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. దీంతో అక్కడి వైద్యులు పరీక్షించగా గుండె నాళాల్లో ఒకటి పూర్తిగా మూసుకుపోయిందని.. గుర్తించి వెంటనే స్టెంట్ వేశారు. ఇదిలా ఉండగా.. అక్కడి నుంచి ఆయన్ను సికింద్రాబాద్ కు మంగళవారం రాత్రి ఇంటికి తీసుకొచ్చారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగుందని పద్మారావు తన సన్నిహితులతో చెప్పినట్లుగా తెలుస్తోంది. పద్మారావు అనారోగ్యం గురించి సమాచారం అందుకున్న కేటీఆర్.. ఆయనకు ఫోన్ చేసి పరామర్శించారు. తగిన విశ్రాంతి తీసుకోవాల్సిందిగా సూచన చేశారు. పద్మారావు గుండెపోటుకు గురైన విషయం గురించి తెలిసి తాను షాక్ తిన్నట్లుగా కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారు. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. మరోవైపు పద్మారావు ఆరోగ్య పరిస్థితి తీశారు.

# జనసేన ఇక దూకుడేనా ?

**అమరావతి :** ఏపీలో టీడీపీ వైసీపీ బలమైన ప్రాంతీయ పార్టీలుగా ఉన్న నేపథ్యంలో మూడవ పార్టీకి స్పేస్ ఏదీ అన్న చర్చ ఉంటూనే ఉంది. అయితే పవన్ కళ్యాణ్ జనసేనను స్థాపించిన తరువాత దశాబ్ద కాలంలో రచించిన వ్యూహాల కారణంగా జనసేన మూడవ పార్టీగా ఏపీ పాలిటిక్స్ లో ఎమర్జ్ కాగలిగింది. జనసేన 2014లో పోటీ చేయలేదు, 2019లో పోటీ చేసినా కూడా అధినేత పవన్ రెండు సీట్లలో ఓటమి పాలు అయ్యారు. పార్టీకి ఒకే సీటు దక్కింది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఏడు శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చాయి.

ఫలితంగా జనసేన 2019లో సాధించిన తాత్కాలిక గుర్తు గాజు గ్లాస్ అయితే అలా దక్కునా మానునా అన్న సందేహాలతోనే అయిదేళ్ల కాలం గడచింది. అయితే జనసేన 2024 ఎన్నికల్లో అనేక వ్యూహాలతో ముందుకు సాగింది. ఎందరు ఏ విధంగా మాట్లాడినా లేక రెచ్చగొట్టినా కూడా విడిగా పోటీ చేయలేదు. టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ జట్టుని విడవకుండా కూటమిలో చేర్చి తాను లాభపడి ఆయా పార్టీలకూ రాజకీయ లాభం చేకూర్చింది.దాని ఫలితంగానే పోటీ చేసిన 21 సీట్లనూ జనసేన గెలుచుకుంది. అంతే కాదు ఏకంగా 8 శాతం ఓటు షేర్ ని సాధించింది. దాంతో జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ వినిపించింది. ఆ పార్టీకి గాజు గ్లాస్ గుర్తుని శాశ్వతం చేస్తూ ఏపీలో జనసేనను రిజిష్టర్ పార్టీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం ప్రకటించింది.



దీంతో జనసేన కూడా ఏపీలో టీడీపీ వైసీపీలతో సరిసమానంగా రాజకీయం చేసేందుకు జనమెరిగిన గుర్తు గాజు గ్లాస్ తో దూకుడు చేసేందుకు మంచి ఆస్కారాన్ని ఈసీ కల్పించినట్లు అయింది.ఇక మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలు పిఠాపురం వేదికగా జరగబోతున్నాయి. ఈ సభలలో పదేళ్ళ పార్టీ రాజకీయ ప్రస్థానం ముగించుకుని పదకొండో ఏట అడుగుపెడుతున్న నేపథ్యాన్ని పూర్తిగా గుర్తు చేసుకుంటారు. సమీక్షించుకుంటారు. అధికారంలోకి జనసేన వచ్చిన తరువాత తొలిసారి జరుగుతునన్ పార్టీ ప్లీనరీ అన్నది ఇప్పటిదాకా ఉన్న ఉత్సాహం అయితే ఇపుడు మరో కొత్త హుషార్ ఆ పార్టీకి దక్కుతోందిఅదేంటి అంటే జనసేనకు శాశ్వతంగా పార్టీ గుర్తు. ఇది నిజంగా జనసేన సాధించిన అపూర్వ విజయంగా భావిస్తున్నారు. జనసేన గాజు గ్లాస్ జనాలలో ఉంది. అయితే ఇంతకలం ఫ్రీ సింబల్ కావడం వల్ల జనసేనకు ఇబ్బంది ఏర్పడింది. ఇక మీదట జనసేన సొంత గుర్తుతో పోటీకి దిగవచ్చు.పొత్తులు అన్నవి ఉన్నా లేకున్నా కూడా ఆ పార్టీ జెండా ఎగరవేయగలదు అన్న ధీమాను ఈ గుర్తు కలుగచేస్తోంది. ఏ రాజకీయ పార్టీకి అయినా ఊపిరి ప్రాణమూ గుర్తు మాత్రమే. అటువంటి గుర్తుని సాధించిన జనసేన చాలా ఆత్మ విశ్వాసాన్నే నింపుకుని ప్లీనరీ సభలకు ముస్తాబు కాబోతోంది. రానున్న రోజులలో జనసేన రాజకీయ దూకుడు ఏ విధంగా ఉంటుందో కూడా చూడాల్సిందే అని అంటున్నారు.

## బీజేపీకి షాకిచ్చిన నితీశ్ కుమార్.. మద్దతు ఉపసంహరించుకున్న బీహార్ సీఎం



**బీహార్ :**బీజేపీ బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ షాకిచ్చారు. ఏడాదిన్నరగా జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్ బీజేపీ నేతృత్వంలోని బీరెన్ సింగ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. ఆ రాష్ట్రంలో జేడీయూకి కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్యే ఉన్నారు. మేఘాలయాలో అధికారంలో ఉన్న కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పార్టీ సైతం కొన్ని నెలల క్రితమే మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు వెనక్కి తీసుకున్న విషయం తెలిసిందే. నిర్ణయం ప్రకటించిన నెలల వ్యవధిలోనే నితీశ్ కుమార్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.కాగా, మణిపూర్‌లో 2022 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ ఆరు స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత కొన్ని నెలలకే అధికార పార్టీ సంఖ్యను పటిష్టం చేస్తూ ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. దీంతో ప్రస్తుతం అక్కడ జేడీయూకి కేవలం ఒక్క ఎమ్మెల్యే మాత్రమే మిగిలారు. ఇక 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ప్రస్తుతం బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఈ నేపథ్యంలో నితీశ్ పార్టీ నిర్ణయంతో బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపదు. కానీ కేంద్రంలోని బీజేపీకి, బీహార్‌లో జేడీయూ కీలక మిత్రపక్షంగా ఉన్న విషయం తెలిసిందే. దీంతో ఈ అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు బీజేపీకి నితీశ్ కుమార్ మద్దతు ఎందుకు ఉపసంహరించుకున్నారనే విషయంపై స్పష్టతలేదు.

## ఏపీలో బీజేపీ పగ్గాలపై దగ్గుబాటి పురందేశ్వరి స్పందన ఇదే !



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అధ్యక్షపదవిపై జోరుగా ఊహగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీకి అధ్యక్షురాలిగా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరికి పోటీగా మరికొందరు సిద్ధంగా ఉండడంతో మరోసారి ఆ పదవిపై ఆమె స్పంది ంచారు. ఏడాదిన్నర కాలంగా ఏపీలో బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేస్తున్న ఆమెకు పోటీగా మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధితో పాటు మరికొందరు ఉన్నారు.ఇటీవల జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసినా పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ మరోసారి అధ్యక్ష పదవిపై స్పందించారు. అధిష్టానానికి నాపై నమ్మకం ఉంది. ఏ పదవిచ్చినా నేను తీసుకుంటా. ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు. అధ్యక్ష రేసులో ఎందరైనా ఉండవచ్చు. తప్పులేదు. ఈ విషయంలో కేంద్ర నాయకత్వం టీంను ఏర్పాటు చేసి అధ్యక్షుని పేరును ఖరారు చేస్తుందని అన్నారు.గత మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి భారీ మెజారిటీ సాధించడంలో పురందేశ్వరి కీలక పాత్రను పోషించారు. అటు బీజేపీ అధిష్టానాన్ని, ఇటు రాష్ట్రంలోని టీడీపీ, జనసేన పార్టీల నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లకు గాను ఎన్డీఏ కూటమి 164 సీట్లతో ఘన విజయాన్ని సాధించింది.వైసీపీ కేవలం 11 స్థానాలతోనే సరిపెట్టుకుంది. టీడీపీ మొత్తం 144 స్థానాల్లో పోటీ చేయగా 135 స్థానాల్లో నెగ్గింది. జనసేన 21కి 21 స్థానాలు సొంతం చేసుకుంది . ఇక బీజేపీ మొత్తం 10 చోట్ల పోటీ చేయగా 8 సీట్లలో గెలుపొందింది. ఇక 25 పార్లమెంట్ స్థానాలకు గాను కూటమి 21 స్థానాను కైవసం చేసుకుంది. పురందేశ్వరి రాజమండ్రి పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందింది.

## గ్రామ సభలో ఏడుస్తూ అధికారుల కాళ్లు మొక్కిన మహిళ



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గ్రామ సభలు ఘర్షణలకు నిలయంగా మారాయి. పేరుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నా పెత్తనం అంతా కాంగ్రెస్ నాయకులదేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లంచాలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు అనర్హులకు కేటాయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో ఆగ్రహం చెందిన ప్రజలు అధికారులు, ప్రజా ప్రతినిధులపై తిరగబడుతున్నారు.తాజాగా కరీంనగర్ జిల్లా గన్నేరు వరం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఓ మహిళ తనకు అన్యాయం జరిగిందని కంట తడి పెట్టుకుంది. ఆత్మీయ భరోసాలో ప్రజలకు అన్యాయం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన తమ పేరులేదని, తనకి న్యాయం చేయాలని ఏడుస్తూ అధికారులకు దండం పెడుతూ కాళ్లు పట్టుకుంది. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మరోసారి నోరు జారిన సిద్దరామయ్య

**బెంగళూరు :** ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న అధినేతల నోటి నుంచి వచ్చే మాటలు బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది కదా? ప్రతిపక్షాలు ఎంత రెచ్చగొడితే మాత్రం రెచ్చిపోవటంలో అర్థం లేదు.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న అధినేతల నోటి నుంచి వచ్చే మాటలు బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉంది కదా? ప్రతిపక్షాలు ఎంత రెచ్చగొడితే మాత్రం రెచ్చిపోవటంలో అర్థం లేదు. ఈ విషయాన్ని తరచూ మిస్ అవుతున్నారు కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య. సుదీర్ఘ అనుభవం ఉన్న నేతగా పేరున్న సిద్ధూ.. పాలనతో ఇప్పటివరకు తనదైన మార్క్ వేయలేదనే చెప్పాలి. ఇటీవల కాలంలో కర్ణాటకలోచోటు చేసుకున్న నేరాలపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడుతోంది. ఈ నేరాలు.. ఘోరాలకు బాధ్యత వహించి రాష్ట్ర హెూంమంత్రి జి. పరమేశ్వర రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్ పై స్పందించిన సీఎం సిద్ధూ వివాదాస్పద వ్యాఖ్యలు



చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న వేళలో మహిళలపై దారుణాలు జరగలేదా? అంటూ ప్రశ్నించిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది. పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువె త్తుతున్నాయి.గడిచిన కొద్ది రోజులుగా బెంగళూరు మహానగరంలో పలు దారుణ ఉదంతాలు చోటు చేసుకుంటున్నాయి. గత వారం ఆరేళ్ల బాలిక దారుణహత్యకు గురి కాగా.. రెండు రోజుల క్రితం తన సోదరుడి ఇంటికి వెళ్లేందుకు బస్సు కోసం వెయిట్ చేస్తున్న మహిళపై ఇద్దరు గుర్తు తెలియని వారు హత్యాచారానికి పాల్పడ్డారు. ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నప్పటికి.. వరుస పెట్టి జరుగుతున్న నేరాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.వరుస పెట్టి రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలకు రాష్ట్ర హెూం మంత్రి బాధ్యత వహించాలని విపక్షాలు పట్టు పడుతున్నాయి. ఇలంటి వేళ స్పందించిన సీఎం సిద్ధరామయ్య.. బీజేపీ హయాంలో మహిళలపై దారుణాలు జరగలేదా? కేసులు నమోదు కాలేదా? మహిళలకు రక్షణ కల్పించాలి.. సమాజంలో జరిగే చెడు పట్ల కఠినంగా వ్యవహరిస్తామంటూ హెూం మంత్రిని వెనకేసుకొచ్చిన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# నన్ను అంత మాట అన్నందుకే కొట్టా ఈటల ఫుల్ క్లారిటీ




**మల్కాజ్‌గిరి :** మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఓ రియల్ ఎస్టేట్ వ్యక్తిని కొట్టిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే.మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఓ రియల్ ఎస్టేట్ వ్యక్తిని కొట్టిన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. సీనియర్ పొలిటీషియన్ అయిన ఈటల ఎందుకు ఇలా చేశారనే ప్రశ్నలు ఎదురైన సమయంలో ఈటల ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ ఎంపీ వచ్చి ఏం పీకుతాడు అని మాట్లాడారట అంట అంటూ తన చర్య వెనుక కారణాన్ని వివరించారు.'ఏకశిలా నగర్ లో 700 ఇల్లు ఉన్నాయి. మిగిలిన వారు ఇల్లు కట్టుకోవడానికి పర్మిషన్ కి వెళ్తే అనుమతి ఇవ్వడం లేదు. మున్సిపాలిటీ ఇవ్వడం లేదు. రియల్ ఎస్టేట్ బ్రోకర్ స్థానిక నాయకులను పట్టుకొని వందమంది గుండాలను, 10 కుక్కలను పెట్టి మరి ఈ ఏకశిలా నగర్ వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఆడవాళ్లను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారు, దౌర్జన్యం చేస్తున్నారు. గుండాలు ఎంత బెదిరించినా సంయమనం పాటించి పోలీస్ స్టేషన్ కి వెళ్లి బాధితులు కేసులు పెడుతున్నారు. పోచారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సీఐ వాళ్లకే సపోర్ట్ చేస్తున్నారు. వాని ఎంగిలి మెతుకులకు ఆశపడి కబ్జాదారును పక్షం వహిస్తున్నారు తప్ప పేదల పక్షాన ఆలోచన చేయలేదు. నిన్న నా దగ్గరికి బాధితులందరూ వచ్చి వారిని పెడుతున్న ఇబ్బందులను మొరపెట్టుకున్నారు. నేను వెంటనే సిపి గారికి ఫోన్ చేసి పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని చెప్పాను. కలెక్టర్ కి ఫోన్ చేసి రోజు ఏదో ఒక కబ్జా మీద ఫోన్ చేయాల్సి వస్తుంది. మీరేం చేస్తున్నట్టు అని అడిగాను. నేనే స్వయంగా ఈరోజు వస్తా అని చెప్పా.. రాత్రిపూట వాళ్ల గుండాలు ఎంపీ వచ్చి ఏం పీకుతాడు అని చెప్పి మహిళలను బెదిరించారు.' అంటూఈటల వివరణ ఇచ్చారు.రాత్రి పోలీసు వాళ్లకు ఫోన్ చేస్తే నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించారని ఈటల రాజేందర్ వివరించారు. పొద్దున్నే వచ్చాను వీళ్ళతో మాట్లాడి అన్ని వివరాలు తెలుసుకున్నాను. అందులో ఒక చిరు ఉద్యోగి.. 40 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకున్నాను ఈ గుండాలు కూలగొట్టారని నా ఇల్లు చూడమని కోరితే.. అటు వెళ్ళాను. 20 మంది గుండాలు బీరు సీసాలు పెట్టి తాగుతూ ఏం చేస్తారు రా అన్నట్టు చూస్తున్నారు.. రెండు నెలలుగా మా మీద దుర్మార్గాలు చేస్తున్నారు వీరే అని చూపించగానే.. వారి దగ్గరికి వెళ్ళాను. పోలీసు ధర్మాన్ని కాపాడటంలో విఫలమైనప్పుడు..రెవెన్యూ అధికారులు విఫల మైనప్పుడు..ప్రజల ఓట్లతో గడిచిన బిడ్డగా..ధర్మాన్ని కాపాడ టానికి. .వాళ్లకు అండగా ఉండడానికి వానికి పనిష్మెంట్ ఇచ్చాను. నేను దీనిని తప్పుగా భావించడం లేదు.అంటూ ఈటల వివరణ ఇచ్చారు.ప్రజల పక్షాన నిజమైన నిలబడ్డాను అనుకుంటున్నానని తన చర్య పట్ల ఈటల క్లారిటీ ఇచ్చా. పోలీసు, రెవెన్యూ అధికారులు ప్రజల ఆస్తులను, ప్రజలను కాపాడటంలో విఫలమైనప్పుడు ప్రజలే తిరగబడతారు. మీరు సిగ్గుపడాలి. ఇంతమంది ఇన్ని రోజులుగా దరఖాస్తులు ఇచ్చినా,కోర్టు తీర్పులు ఉన్నా.. న్యాయం వీరి పక్కన ఉన్నా కూడా న్యాయం కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు అధర్మానికి కొమ్ము కాయడం సిగ్గుచేటు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. నా 25 సంవత్సరాల జీవితంలో ఎవరిమీద చేయెత్తలేదు. బూతులు తిట్టలేదు. కానీ ఈరోజు వ్యవస్థ చూసి ముఖ్యమంత్రి గారు మిమ్మల్ని అడుగుతున్న మీ నాయకుల అండ దండలతో ఇదంతా జరుగుతుందని ప్రచారం జరుగుతుంది. నిజంగా నీకు ప్రజల మీద ప్రేమ ఉంటే, వారిని రక్షించాలి అనుకుంటే సంపూర్ణమైన ఎంక్వయిరీ చేసి ఎవరి జాగాలని వారికి ఇప్పించే ప్రయత్నం చేయాలి. దీనిలో ఇన్వాల్వ్ అయిన వారి మీద అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. వారికి అండగా ఉన్న నాయకులను హెచ్చరించాలి. అని ఈటల సూచించారు.

# శేరిలింగంపల్లిలో ట్రిపుల్ బెడ్రూం ఇంటి కరెంట్ బిల్ రూ.72 మాత్రమే

**హైదరాబాద్ :** ఒక కమర్షియల్ ప్రాపర్టీకి నెలకు రూ.200 మాత్రమే కరెంట్ బిల్లు వచ్చేలా 'జాగ్రత్త'లు తీసుకున్నారు.

హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటి శేరిలింగంపల్లి. విలాసవంతమైన భవనాలతో పాటు.. ఆకాశాన్ని అంటే భారీ టవర్లకు కేరాఫ్ అడ్రస్. గడిచిన పదేళ్లలో హైదరాబాద్ మహానగరంలో భారీగా డెవలప్ అయిన అతి కొద్ది ప్రాంతాల్లో శేరిలింగంపల్లి ఒకటి. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులు నడుస్తున్న ప్రాంతాల్లోనూ ఈ ప్రాంతమే ముందు ఉంటుంది. అలాంటి శేరిలింగంపల్లిలో ఒక ట్రిపుల్ బెడ్రూం ఇంటికి నెలకు వచ్చిన కరెంటు బిల్ ఎంతో తెలుసా? అక్షరాల రూ.72 మాత్రమే. ఈ సిత్రాన్ని విద్యుత్ అధికారులు తాజాగా గుర్తించారు. శేరిలింగంపల్లి తారానగర్ సెక్షన్ పరిధిలో పలు ఇళ్లకు తక్కువగా బిల్లులు రావటం.. స్థానికులు కొందరు



చేసిన ఫిర్యాదులతో విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులకు కంప్లైంట్ చేశారు దీంతో.. వారు ఫోకస్ చేయటం షాకింగ్ నిజాలు వెలుగు చూశాయి. ఇటీవల కాలంలో లింగంపల్లి.. హుడా ట్రేడ్ సెంటర్ లోని గాంధీ ఎస్టేట్ డి బ్లాక్ లో తరచూ విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయి. దీనికి కారణం ఏమై ఉంటుందన్న ఆరా తీసిన అధికారులకు.. అక్కడ పెద్ద ఎత్తున అక్రమ కనెక్షన్లు ఉన్నట్లుగా గుర్తించారు.అంతేకాదు.. ఒక కమర్షియల్ ప్రాపర్టీకి నెలకు రూ.200 మాత్రమే కరెంట్ బిల్లు వచ్చేలా 'జాగ్రత్త'లు తీసుకున్నారు. ఈ భాగోతాలపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయగా.. వారు మెరుపు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా షాకింగ్ నిజాలు వెలుగు చూశాయి. ఒక ట్రిపుల్ బెడ్రూం ఇంటికి అతి తక్కువగా రూ.72 మాత్రమే బిల్ రావటం గమనార్హం.మరో కమర్షియల్ ప్రాపర్టీతో పాటు మరికొన్ని ప్రాపర్టీలకు చెందిన యజమానులు విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లుగా గుర్తించారు. నిరుపేదలు కక్కుర్తి పడ్డారంటే కాస్త అర్థం చేసుకోవచ్చు. భారీ భవంతుల్లో ఉండే వారి కక్కుర్తిని ఎలా చూడాలి. యజమానులకు బుద్ధి లేదనుకుందాం.

# సత్తెనపల్లికి సెలవంటూ భారంగా అంబటి



**అమరావతి :** వైసీపీలో పెద్ద గొంతుక అంబటి రాంబాబుది. ఆయన వైఎస్సార్ కుటుంబానికి వీర విధేయుడు. ఆయన మొదట వైఎస్సార్ వెంట ఆ తరువాత జగన్ వెంట నడిచారు.వైసీపీలో పెద్ద గొంతుక అంబటి రాంబాబుది. ఆయన వైఎస్సార్ కుటుంబానికి వీర విధేయుడు. ఆయన మొదట వైఎస్సార్ వెంట ఆ తరువాత జగన్ వెంట నడిచారు. జగన్ కాంగ్రెస్ నుంచి వేరు పడినప్పుడు ఆయనతో తన రాజకీయ ప్రయాణం ఏ విధంగా సాగుతుందో కూడా అర్థం కానపుడు సైతం నడచిన తొలి సైనికుడుగా అంబటి రాంబాబుకు పేరుంది.ఆయన గెలిచినా ఓడినా వైసీపీని అట్టేబెట్టుకుని కొనసాగే నాయకుడు. ఇక గత ఏడాది పార్టీ ఓటమి పాలు అయ్యాక అంబటి పార్టీ కోసం పనిచేస్తున్నారు. ఈ రోజుకీ సామాజిక మాధ్యమాల ద్వారా అధికార కూటమి మీద నేరుగా విమర్శలు చేస్తూ వస్తున్నారు.అటువంటి అంబటికి ఆయన మూడు సార్లు వైసీపీ నుంచి పోటీ చేసిన సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గంతో రుణం తీరిపోయింది అని అంటున్నారు. ఆయన 2014లో వైసీపీ నుంచి పోటీ చేస్తే 924 ఓట్ల తేడాతో ఓడారు. ఇక 2019లో అదే సీటు నుంచి 20 వేల 876 ఓట్ల తేడాతో గెలిచారు. ఇక 2024లో ఏకంగా 27 వేల 836 ఓట్ల తేడాతో ఓటమిని చూశారుఇలా సత్తెనపల్లి ఆయనకు మూడు రకాల అనుభవాన్ని మిగిల్చింది. సత్తెనపల్లిలో అంబటి రాంబాబు సామాజిక వర్గం బాగానే ఉంది. ఆయనకంటూ ఒక బలమైన అనుచర గణం ఉంది. అయితే ఆయనను వ్యతిరేకించే వారూ ఎక్కువగానే ఉన్నారు. ఇక ఎన్నికలకు ముందే అంబటిని ఈ సీటు నుంచి తప్పించాలని ప్రయత్నాలు జరిగాయి. ఒక దశలో ఆయనను వేరే నియోజకవర్గం నుంచి పోటీ చేయించాలని కూడా అధినాయకత్వం చూసింది అని అంటారు.

ఏదైతేనేమి అంబటికి సత్తెనపల్లి టికెట్ అయితే దక్కింది కానీ విజయం మాత్రం వరించలేదు. ఆయన మొత్తం మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో రెండే రెండు సార్లు గెలిచారు. ఒకసారి రేపల్లె నుంచి మరోసారి సత్తెనపల్లె నుంచి.ఏడు పదులకు చేరువలో ఉన్న అంబటికి 2024 ఎన్నికలే చివరిని అని అన్న వారూ ఉన్నారు. అయితే ఆయన గుంటూరు జిల్లా వైసీపీ ప్రెసిడెంట్ గా ప్రస్తుతం ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నారు. ఆయనను తప్పించి సత్తెనపల్లిలో కొత్త వారికి అవకాశం ఇవ్వాలని వైసీపీ నిర్ణయించిన నేపథ్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం పెట్టిన అంబటి భారంగానే మాట్లాడారు.తాను అధినాయకత్వానికి విధేయుడిని అని ఆయన మరోసారి ప్రకటించుకున్నారు. తాను పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తాను అన్నారు. అయితే తాను ఏ తప్పూ చేయలేదని ఆయన చెప్పారు. తనకు సత్తెనపల్లి, కార్యకర్తలను వదిలి చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిష్పక్షపాతంగా ప్రభుత్వ పలాలు పేదలకు అందే విధంగా చూడాలి మాచర్ల



**శేరిలింగంపల్లి:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి పేదవాడికి అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ మాజీ డైరెక్టర్ మాచర్ల భద్రయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తమ కార్యకర్తలకు సంక్షేమ ఫలాలు అంటూ ఆరోపణలు చేస్తున్నారని అలాకాకుండా నిష్పక్షపాతంతో నిజమైన లబ్ధిదారులకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందే విధంగా చూడాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి తప్పుడు సంకేతాల వల్ల ప్రజలలో పార్టీ చులకన అవుతుందని ప్రజలలో నమ్మకం కూడా పోతుందని అభిప్రాయాన్ని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకుని అన్ని సంక్షేమ ఫలా లు అమలయ్యే విధంగా చూడాలన్నారు. పార్టీలను పక్కనపెట్టి ఎన్నికల ముందే పార్టీలుగా భావించి రాష్ట్ర ప్రజలు అభివృద్ధి దిశగా ప్రభుత్వం తమ ఆలోచనలను తీసుకోవాలని సూచించారు ప్రజల మన్ననలు పొందిన ఏ ప్రభుత్వమైనా ఎక్కువకాలం పనిచేస్తుందని గుర్తుంచుకోవాలని అభిప్రాయపడ్డారు

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 22** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండలం కృష్ణాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి గారికి కంటి ఆపరేషన్ జరిగినందున మరియు అదే గ్రామానికి చెందిన చాకలి మొగులయ్య కుమారుడికి రోడ్డు ప్రమాదం జరిగినందున వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ ఆలీ, మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పిఎస్ సి ఎస్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిరయ్య, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రప్ప, హనుమాన్లు, వెంకయ్య, పేతురు తదితరులు ఉన్నారు.

# అంత్యక్రియల్లో పాల్గొన్నా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**ప్రతినిధి నారాయణఖేడ్ 22** నారాయణఖేడ్ మండలం చాప్టా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరికర్ నందీష్ గారి తండ్రి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని వారినీ వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి పరామర్శించి అంత్యక్రియలకు హాజరైన డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి వారితో పాటు నారాయణరెడ్డి బస్వారాజ్ మాజీ సర్పంచ్. పండర్ రెడ్డి మాజీ ఎంపిటిసి. పట్లోల నారాయణ్ రెడ్డి . శ్రీనివాస్ రెడ్డి ఎం ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు. బి రాజు . అల్లా బకాష్.గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# బోర్ పట్ల గ్రామంలో హెల్త్ క్యాంపు..



**హత్నూర జనవరి 22:** గత రెండు మూడు రోజులుగా వాంతులు, విరోచనాలు జ్వరాలతో తీవ్ర ఇబ్బంది పడుతు న్నట్లు ప్రాథమిక సమాచారం ద్వా రా దౌల్తాబాద్ ప్రభుత్వ ప్రాథమిక కేంద్రం హెల్త్ క్యాంపు నిర్వహిం చారు. హత్నూర మండలం బోర పట్ల గ్రామంలో గత నాలుగు రోజు ల నుండి ఎస్సీ కాలనీ వార్డులలో స్థానిక ప్రజలు వాంతులు, విరేచనాల, జ్వరం తో ఇబ్బంది పడుకున్నారని తెలుసుకున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైన డాక్టర్ హిమబిందు బుధవారం గ్రామపంచాయతీ పరిధిలో వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రజలకు బిపి, షుగర్ , మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేసి అవసరమైన మెడిసిన్ మందులు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంగమ్మ, ఏఎన్ఎం మీనా, అసిస్టెంట్ ప్రభాకర్, ఆశ వర్కర్లు ప్రసన్న ,రాణి, ప్రశాంతి ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాలో నిరంతరంగా పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు





### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22** :అక్రమ రవాణాల పైన జిల్లాలో నిరంతరంగా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపినారు. జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లాలోని యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో దాడులు చేసి 4 ఇసుక ట్రాక్టర్ లు మరియూ ఒక కలప ట్రాక్టర్ ను పట్టుకొని సిజ్ చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపినారు. ఇట్టి వివరాలు టాస్క్ ఫోర్స్ బృందం యాలాల్ పీస్ పరిధిలోని రస్నాం గ్రామ శివార్లలో అనుమతి లేకుండా కలప రవాణా చేస్తున్నా ట్రాక్టర్ని మరియు విశ్వనాథ్ పూర్ గ్రామ శివారులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా 4 ఇసుక ట్రాక్టర్ లను కూడా పట్టుకొని సిజ్ చేసి యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు నమోదు చేయడం జరిగింది.

జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగిన, అక్రమ రవాణాలు జరిగిన వెంటనే టాస్క్ ఫోర్స్ అధికారులకు సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయి

## ఎంపీడీవో వినయ్ కుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 21** : సంక్షేమ పథకాలు అరులైన ప్రతి ఒక్కరికి అందుతాయి ఎంపీడీవో వినయ్ కుమార్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మండలం సిద్దులూర్ గ్రామపంచాయతీ ఆవరణము వద్ద గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. వినయ్ కుమార్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ముసాయిదా జాబితా ఆమోదం పైన చర్చ దరఖాస్తుల స్వీకరణ, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన లో మన గ్రామంలో నివసిస్తున్న అర్హులైన అందరూ లబ్ధిదారులకు ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశం కాబట్టి ప్రతి ఒక్కరూ కొత్తగా రేషన్ కార్డు కావాల్సిన వాళ్ళు, రేషన్ కార్డు ఉండి దానిలో కొత్తగా కుటుంబ సభ్యులను కలపవలసిన వాళ్ళు దరఖాస్తులను గ్రామ సభల ద్వారా ఆమోదించుకునే అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. ఇంకెవరైనా గ్రామసభకు హాజరు కాలేని వారు మండల కేంద్రంలో ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చు వీటిని కూడా పరిశీలన చేయబడును, పరిశీలన పూర్తి అయిన తర్వాత అందరికీ రేషన్ కార్డులు వొస్తాయి. ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇండ్లు లేని వారు ఇల్లు కట్టుకున్నందుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితా గా, స్థలం లేనివారిది రెండవ జాబితా గా ఈ గ్రామ సభలో మొత్తం 750 అప్లికేషన్స్ ఇండ్లకు అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది.మీ ముందు ఉంచుతున్నాను. మీ ముందు ఉంచిన వివరములు సరిచూసుకోవాల్సిందిగా కోరుచున్నాము అభ్యంతరం ఏమైనా ఉంటే తెలియజేయగలరు. ప్రజా పాలనలో దరఖాస్తులు చేయని వారు చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు గ్రామసభలో దరఖాస్తు పెట్టుకోగలరు. తర్వాత అందరికీ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుంది. గ్రామంలో ఉచిత కరెంటు బిల్లు 430 కి 418 మందికి ఉచిత కరెంటు బిల్లు వస్తుంది. రైతు రుణమాఫీ



238 వారికి రుణమాఫీ అయింది ఇంచుమించు ఒక్క కోటి 83లక్షల ఏనామీది వేయిల ఏడువందాల అరువై ఐదు రూపాయలు రుణమాఫీ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, ప్రసన్న కుమార్, ఏ ఈ ఓ కావ్య, ఆర్ ఐ సంజయ్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సయ్యద్ సాజిద్, ఏ ఈ హౌసింగ్ మహమ్మద్ సిరాజుద్దీన్, డి ఎల్ పి ఓ సంధ్యారాణి, ఏ ఈ పి ఓ శ్రీను, ఏఎన్ఎం శంకరమ్మ, తదితరులు ఆఫీసర్లు, గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు మహిళా సంఘాలు యువజన సంఘాలు, గ్రామస్తులందరూ పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో 54 వేల సార్లు రామ శివ లిఖిత జ్ఞాన యజ్ఞం



**తూ.గో.జిల్లా బ్యూరో** అనపర్తి,జనవరి 22: శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య మహా సంస్థానం శ్రీ శారదా పీఠం శృంగేరి( కర్ణాటక) వారు నిర్వహించే యజ్ఞంలో నేను సైతం అనే భగవత్ ఆర్తితో కుతుకులూరు కు చెందిన శివాలయం చైర్మన్ తాడి సత్తిరెడ్డి చాముండేశ్వరి దంపతులు,అనపర్తి సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్డి సురేష్ శర్మ నేతృత్వంలో ఈ నామ లిఖిత యజ్ఞానికి శ్రీకారం చుట్టి 2500 మంది సభ్యుల స్వహస్తాలతో 54 వేల సార్లు భక్తిశ్రద్ధలతో రామ నామం, శివనామం రాయించడం జరిగింది.కాగితానికి ఒక వైపున రామా, శివ అని భక్తులచే 54 వేల సార్లు రాసిన పత్రాలకు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించి స్వామివారిని అలంకరించారు.ఈ పత్రాలను కర్ణాటక పంపించి నట్లు రెడ్డి సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి రామ మోహన్ రావు, వి ప్రసాద్, పి రవి, హరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ కి రైతులు రుణపడి ఉంటారు

### బిజెపి కోటపల్లి మండల అధ్యక్షుడు కందూరి శివకుమార్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 22** :పసుపు బోర్డుపై ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి రైతులు రుణపడి ఉంటారని బిజెపి కోట్ పల్లి మండల అధ్యక్షుడు కందూరి శివ కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో వ్యవసాయ పొలంలో స్థానిక నాయకులు,రైతులతో కలిసి ప్రధాని మోడీ చిత్ర పటానికి పసుపు కొమ్ములు సమర్పించి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, నాయకులు మాట్లాడుతూ..

రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం ఏదైనా ఉంటే అది మోదీ ప్రభుత్వమేనని.. సంక్రాంతి రోజున పసుపు బోర్డు ఏర్పాటుతో మోదీ రైతులకు మేలు చేశారని గుర్తు చేశారు. నిజామాబాద్ ఎంపీలుగా గతంలో చాలా మంది పనిచేసినా అర్వింద్ ఒక్కరే బాండ్ పేపర్ మీద రాసిచ్చిన తన హామీని నెరవేర్చుకున్నారని చెప్పారు. బోర్డు ఏర్పాటు వల్ల రైతులకు మెరుగైన ధర లభిస్తుందని అన్నారు. లక్షలాది మంది పసుపు రైతుల కల నెరవేర్చిన ప్రధాని మోదీకి పాదాభివందనాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రవి, జగన్ రెడ్డి, చంద్రయ్య, నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, జగదీష్, రవీందర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజు, మల్ రెడ్డి, గ్రామస్తులు పెంటా రెడ్డి నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి,రమేష్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నరసింహా స్వామీ గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**శేరిలింగంపల్లి ప్రతినిధి**

యాదగిరి గుట్ట లక్ష్మి నరసింహా స్వామీ గిరి ప్రదక్షిణలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించా రు.కవిత మాట్లాడుతూ...శ్రీ లక్ష్మి నరసింహ స్వామినీ దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని అలాగే తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ సుసంపన్నంగా సుఖః సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ సునీత మహేందర్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ గాదరి కిషోర్,రాజ్యసభ సభ్యుడు లింగయ్య యాదవ్, శేరిలింగంపల్లి, హఫీజ్ పేట్ డివిజన్ గౌరవ అధ్యక్షులు వాల హరీష్ రావు,జాగృతి వేణు,ముద్దంగుల మల్లేష్,బాబు,మజీద్ బండ రవి మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశిష్ట సేవలందిస్తున్న ఆదర్శప్రాయులకు నేడు పురస్కారాలు



**తూ.గో.జిల్లా బ్యూరో**

అనపర్తి,జనవరి 22: స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ స్వామి వివేకానంద పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులను నేడు(గురువారం) ఉదయం 10 గంటలకు అనపర్తి మండలం దుప్పలపూడి ఆర్ వి ఆర్ కన్వెన్షన్ హాల్లో సత్కరించినున్నట్లు రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్ తెలిపారు.బుధవారం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా అందించే జీవన సాఫల్య పురస్కారం-2025 కు ఎంపిక చేసిన ఏపీ శాసనసభ ఉప సభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, చిలుకూరు శ్రీ బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు సి ఎస్ రంగరాజన్, ఏపీ నీటి పారుదల శాఖ సలహాదారు,బ్యారేజీ నిపుణులు నాగినేని కన్నయ్య నాయుడు పురస్కారంతో సత్కరించనున్నట్లు తెలిపారు. వివేకానంద ఎక్సలెన్స్ అవార్డు 2025 ను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, గౌరీ సంప్రదాయకులు రాధా మనోహర్ ప్రభూజికి అందజేయనున్నట్లు దుర్గాప్రసాద్ తెలిపారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా పురస్కార గ్రహీతలకు రూ.25 వేలు నగదు, ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించడం జరుగుతుందని దుర్గాప్రసాద్ వివరించారు.

# సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడి నేరాలు

### రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ క్షమాభిక్ష – ట్రంప్ మరో దుందుడుకు నిర్ణయం

**వాషింగ్టన్,జనవరి22:** అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్ వరుసగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేస్తున్నారు. అలాగే పలు కేసుల్లో దోషులను విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో సిల్క్‌రోడ్ డార్క్‌వెబ్ వ్యవస్థాపకుడు రాస్ విలియం ఉల్‌బ్రిచ్ట్ ను క్షమించారు. ఇంటర్నెట్ వేదికగా విస్తృతస్థాయిలో నేర సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారన్న అభియోగాలపై అమెరికా న్యాయస్థానం రాస్ విలియంకు 2015లో జీవితఖైదు విధించింది. సిల్క్‌రోడ్ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌ను ఏర్పాటుచేసి.. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, కంప్యూటర్ హ్యాకింగ్‌కు పాల్పడ్డారని విలియంపై అభియోగాలు నమోదుకాగా.. 2013లో ఎఫ్‌బీఐ ఆ వెబ్‌సైట్‌ను మూసివేసింది. 'అతడొక డ్రగ్ డీలర్. ప్రజల వ్యసనాల నుంచి లబ్ధిపొందాడు. ఆరుగురు ప్రాణాలు పోవడానికి కారకుడయ్యాడు' అని జీవితఖైదు శిక్ష వేసిన సందర్భంగా మాన్‌హటన్ అటార్నీ పేర్కొన్నారు. కాగా.. తాను అధికారంలోకి వస్తే రాస్ విలియంకు క్షమాభిక్ష పెడతానని గత మే నెలలో ట్రంప్ హామీ ఇచ్చారు. అతడు ఇప్పటికే 11 సంవత్సరాల శిక్ష అనుభవించాడని వ్యాఖ్యానించారు. అతడికి విధించిన శిక్ష హాస్యాస్పదమంటూ తాజాగా అభివర్ణించారు. చర్చిలు, పాఠశాలల్లో అక్రమ వలసదారులు ఉంటే అరెస్టు చేయకూడదనే గత నిబంధనను తాజాగా ట్రంప్ (÷సబీపూ) ప్రభుత్వం తొలగించింది. దాంతో ఇకపై పాఠశాలలు, చర్చిలలోనూ అక్రమ వలసదారుల అరెస్టుకు వీలు కలుగుతుంది.

# డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌ల నిర్వీర్యం

### సిబ్బందికి లే ఆఫ్ ఇస్తూ తాజా ఉత్తర్వులు

**వాషింగ్టన్,జనవరి22:** అగ్రరాజ్యానికి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పాలనలో దూకుడు పెంచారు. ఇప్పటికే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ డజన్ల కొద్దీ కార్యనిర్వాహక ఆదేశాలను జారీ చేశారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బంది అందరికీ లేఆఫ్ లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు వారందరినీ సెలవులో ఉంచాలని ఆదేశిస్తూ ట్రంప్ కార్యవర్గం ఓ మెమో జారీ చేసింది. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దీంతో పాటు డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించారు. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా రద్దు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను తొలగించారు. వచ్చే శుక్రవారం నాటికి వీరికి లేఆఫ్‌లు ఇచ్చి ఫెడరల్ సిబ్బంది సంఖ్యలో కోత విధించాలని ట్రంప్ సర్కారు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగాల కోతపై నూతన అధ్యక్షుడి యంత్రాంగం నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. అయితే, తాజా నిర్ణయం ఎంతమందిపై ప్రభావం చూపనుందనేదానిపై ఇంకా స్పష్టత లేదు.

# హెచ్1బీ వీసాల విస్తరణపై భిన్నాభిప్రాయాలు

**వాషింగ్టన్,జనవరి22:** హెచ్1బీ వీసాల విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తనకు రెండు వైపుల వాదనలూ నచ్చాయన్నారు. అయితే, సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్‌హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 'ఈ అంశంపై నాకు రెండు వైపుల వాదనలూ నచ్చాయి. సమర్థవంతులైన వ్యక్తులు మన దేశంలోకి రావడాన్ని నేనూ ఇష్టపడతాను. కేవలం ఇంజనీర్ల గురించి మాత్రమే నేను మాట్లడటం లేదు. అన్ని స్థాయిల వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ మాట చెబుతున్నా. దేశ వ్యాపారాలను విస్తరింపచేసేందుకు మాకు సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలి. అది హెచ్1బీ వీసాతో సాధ్యమవుతుంది. అందుకే నేను రెండు వాదనలనూ సమర్థిస్తున్నా' అని ట్రంప్ పేర్కొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో 3 వేల రూపాయలతో 50 వేల లోన్

## మోసపోయిన వృద్ధ దంపతులు.. విచారణ చేపట్టిన పోలీసులు



**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లాలో లోన్ ఇప్పిస్తామంటూ మాటల్లో దింపిన గుర్తు తెలియని వ్యక్తులు వృద్ధ దంపతుల నుంచి రూ.3 వేలు లాక్కొని, పరారయ్యారు. ఎల్లారెడ్డిపేట మండలం అక్కపెల్లికి చెందిన సుంకరి మల్లయ్య-అమృత దంపతులకు 50 వేల లోన్ ఇప్పిస్తామని నమ్మబలి వృద్ధ దంపతుల వద్ద రూ.3 వేలు లాక్కొని, పారిపోయారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోనీ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఘటన చోటుచేసుకుంది. కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డిపేట పోలీసులు, విచారణ చేపట్టారు.

# వేములవాడలో న్యాయవాదుల క్రీడలను ప్రారంభించిన జడ్జి



**వేములవాడ :** వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న చెస్, షటిల్, క్యారం, క్రికెట్ క్రీడలను బుధవారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటల్లో గెలుపోటములు సహజమని, ఓడిన గెలిచిన స్పోర్టీవ్ గా తీసుకోవాలని అన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదులు ఎప్పుడూ కేసులతో నిరంతరం పోటీ పడుతుంటారని, వారికి క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని అందించే ఉద్దేశంతో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో కోర్టుకు వచ్చే కక్షిదారులు, న్యాయవాదులు కూర్చునే విధంగా సిమెంట్ బెంచీలను అందించిన దాత న్యాయవాది జలపతి రెడ్డిని బార్ అసోసియేషన్ హాల్లో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, ప్రతాప సంతోష్ , రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, వేముల సుధాకర్ రెడ్డి, కోళ్ల శ్రీనివాస్, గడ్డ సత్యనారాయణ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య, కటకం జనార్ధన్, పురుషోత్తం, గొంటి శంకర్, నాగుల సంపత్ కుమార్ ,నవీన్ ,ప్రభాకర్ , రాజు, మహేందర్, తదితరులున్నారు.

# సందీప్ షా దంపతులకు ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు





**పటాన్ చేరు :** ఇటీవల తిరుపతి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పటాన్ చేరు పట్టణానికి చెందిన సందీప్ షా దంపతుల పార్టీవ దేహాలకు పటాన్ చేరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు ఘన నివాళి అర్పించారు. బుధవారం ఉదయం పటాన్ చేరు పట్టణంలోని సీతారామయ్య కాలనీలోని సందీప్ షా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం అనంతరం..తిరుపతిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం మంగళవారం రాత్రి ప్రత్యేక వాహనంలో పటాన్ చేరు పట్టణంలోని ఆయన నివాసానికి తీసుకొని వచ్చారు. సందీప్ షా మరణం తనను తీవ్రంగా కలిచి వేసిందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో సందీప్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి

**సూర్యపేట,జనవరి22:** సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవపురానికి చెందిన దుశ్చర్ల సత్యనారాయణకు ఎనిమిదేళ్ల వయస్సు నుంచే ప్రకృతి అంటే ఆసక్తి. బ్యాంక్‌లో వివిధ హోదాల్లో పనిచేసిన దుశ్చర్ల సత్యనారాయణ.. ప్రకృతిపై ఉన్న ప్రేమతో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. నల్లగొండ జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యపై జల సాధన పేరుతో ఉద్యమించిన దుశ్చర్ల సత్యనారాయణ.. వారసత్వంగా తనకు వచ్చిన 70 ఎకరాల భూమిని ఆరు దశాబ్దాలు శ్రమించి అడవిని సృష్టించాడు. మూగ జీవాలకు ఆవాసంగా.. జీవరాశులకు ఆహారం, నీళ్లు అందించేలా అడవిగా మార్చాడు. ఐదెకరాల్లో పక్షులు, జంతువులకు ఉపయోగపడే పంటలను సాగుచేశారు. భూగర్భ జలాల పెంపు, జంతువులు, పక్షుల తాగునీటికి 7 ప్రాంతాల్లో కుంటలు తవ్వించారు. కొన్ని చోట్ల బోర్లు వేయించారు. అడవిల్లో మాదిరిగా ఉండే పలు రకాల పక్షులు, జంతువులకు ఆవాసంగా ఈ అడవిని మార్చి జీవ వైవిధ్యానికి జీవం పోస్తూ పర్యావరణ వేత్తగా అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ప్రకృతిని కాపాడుతూ 70 ఎకరాల్లో అడవిని సృష్టించిన పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణకు అనేక అవార్డులు వరించాయి. ఢిల్లీలోని ప్రతిష్టాత్మకమైన ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్‌లో నాలుగో నది ఉత్సవంలో పర్యావరణవేత్త దుశర్ల సత్యనారాయణపై "ఇండియాస్ గ్రీన్‌హార్ట్ దుశర్ల సత్యనారాయణ" అనే డాక్యుమెంటరీ ప్రదర్శించారు. తాజాగా వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురిని రాజ్‌భవన్ వర్గాలు ఎంపిక చేశాయి. వారిలో సత్యనారాయణ ఒకరు. ఈ నెల 26న రాజ్‌భవన్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవనంలో దుశర్ల సత్యనారాయణకు తెలంగాణ గవర్నర్-2024 అవార్డ్స్ ఫర్ ఎక్స్‌లెన్స్‌తో పాటు రూ.2లక్షల నగదును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అందజేస్తారు. ఈ సందర్భంగా దుశ్చర్ల సత్య నారాయణ మాట్లాడుతూ ఈ అవార్డు ఎంపికతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

# రాజన్న సిరిసిల్లలిజిల్లాలోని ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం అభయ యాప్ ఫేజ్-2లో భాగంగా 800 ఆటోలకి QR కోడ్ తో అనుసంధానం, ప్రమాద భీమా పత్రాలు అందజేత

**ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయణిస్తున్నామనే నమ్మకం కలిగించాలి.**
**ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ,పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**వేములవాడ:** ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్యాసింజర్ వాహనాలకు మొదటి దశలో 4000 వాహనాలకు అనుసంధానం చేయడం జరిగిందని, రెండవ దశలో కొత్తగా 800 వాహనాలకు అభయ యాప్ %ు=% కోడ్ ని అనుసంధానం చేయడంతో పాటు అభయ యాప్ తో వాహనాల డ్రైవర్లకు 50 రూపాయలతో యాక్సిడెంట్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ వచ్చేలా ఒక సంస్థతో అనుసంధానం చేసి ప్రమాద భీమా పత్రాలు అందించడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహాజన్ బుధవారం తెలిపారు....

వివిధ ప్రాంతాల నుండి జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలకు అనునిత్యం వేలాది మంది ప్రయాణికులు వస్తారని వారి రక్షణ దృష్ట్యా జిల్లాలో మొదట దశలో 4000 ప్యాసింజర్ వాహనాలకు అభయ యాప్ "%వీఎ ాూబశీ అం ఞుటవ% అనే %ు=% కోడ్ అనుసంధానం చేయడంతో పాటు మరియు ప్రమాద భీమా అందించడం జరిగిందని, రెండవ దశలో జిల్లాలో కొత్తగా 800 వాహనాలకు %ు=% కోడ్ అనుసంధానం చేయడంతో పాటుగా అభయ యాప్ తో వాహనాల డ్రైవర్లకు 50 రూపాయలతో యాక్సిడెంట్ డెత్ కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ వచ్చేలా ఒక సంస్థతో అనుసంధానం చేసి ప్రమాద భీమా పత్రాలు అందించడం జరిగిందని దీనిని ప్రతి సంవత్సరం 50 రూపాయలతో రిన్యువల్ చేసుకోవాలన్నారు.ప్రయాణికులు ఆటోలో ప్రయాణిస్తున్న



సమయంలో ఆసురక్షితంగా భావించే ఏదైనా పరిస్థితిని సంఘటనలను ఎదుర్కొన్నపుడు ఆటోకి ముద్రించిన "క్యూ అర్ కోడ్"ను స్కాన్ చేయాలని స్కాన్ చేయగానే వెంటనే డ్రైవర్ ఫోటో,వివరాలతో పాటుగా వాహనంకి సంబంధించిన వివరాలు వస్తాయి స్కాన్ చేసిన వ్యక్తి ఫోన్ నెంబర్ యాప్ లో ఎంట్రీ చేసి ట్రేస్ ద లొకేషన్ అని ఎంట్రీ చేయగానే వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్, ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు.ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది ఆటోలో ఎక్కినప్పటి నుండి దిగేంతవరకు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుంది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా సమీపంలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకొని తగు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆటోలో ఎక్కిన మహిళలు ప్యాసింజర్లు ఆటో ఎక్కే ముందు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలి ఆటో డ్రైవర్ వివరాలు నెంబర్ తో యుక్తంగా వస్తాయి ఆటోలో ఏదైనా విలువైన వస్తువులు మరిచిపోతే వెంటనే ఆటోను ట్రేస్ అవుట్ చేసి అప్పగించడానికి వీలుంటుంది.గతంలో ఆటో డ్రైవర్ ఏదైనా పోలీస్ కేసులో ఇన్వాల్వ్మెంట్ అయి ఉంటే క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే థిస్ ఆటో నాట్ సేఫ్ అనే రెడ్ సిగ్నల్ వస్తుంది ఇది ప్రయాణికులకు సేఫ్ జర్నీ చేయడానికి చాలా ఉపయోగపడుతుంది. ఆటో డ్రైవర్లు ఏదైనా నేరాలకు పాల్పడిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన సిసి కెమెరాల ద్వారా కూడా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు

ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు. అదేవిదంగా ప్రయాణికులు వారు ప్రయాణిస్తున్న వాహనం కి రేటింగ్ కూడా ఇవ్వవచ్చు అన్నారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ లు రాజు, రమేష్, అభయ యాప్ సృష్టి కర్త అభిచరన్ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు సంక్షేమ పథకాల అమలు

## రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు**
**పథకాలకు అర్హుల ఎంపిక**
**నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు**
**దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,**
**అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు**
**గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు,**
**కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే**
**రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన**
**గ్రామ సభలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్**





**వేములవాడ:** రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు.గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు.

రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సొంత ఊరు కాబట్టి ఇక్కడ 100 శాతం అర్హులకు మొదటి దఫా లోనే ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రుద్రంగి గ్రామ ప్రజలు తమ బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపించాలని చేసిన కృషి ఫలితంగా తాను నేడు ఎమ్మెల్యే అయ్యానని అన్నారు. 43 వేల 100 ఎకరాలకు సాగు నీరు అందించే రుద్రమ్మ ప్రాజెక్టు ను మొదటి ప్రాధాన్యత లో పెట్టామని, ఈ పనులను త్వరలో ప్రారంభం అయ్యేలా చూడాలని ఆయన మంత్రిని విజ్ఞప్తి చేశారు. రుద్రంగి మండలం మానాల లో పాత చెరువు కొత్త చెరువుకు లిఫ్ట్ అందించే త్రాగు, సాగు నీటికి ఇబ్బందులు ఉండవని , మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందించారు. ప్యాకేజీ 9 లో మలక్ పేట్ రిజర్వాయర్ లో టీఎంసి నీళ్లు నింపామని, 25 కోట్లు విడుదల చేస్తే అప్పర్ మానేరు కు నీళ్లు తీసుకుని వెళ్ళవచ్చని , ఈ నిధులను ప్రాధాన్యత క్రమంలో విడుదల చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. వేములవాడ, తిప్పా పూర్, కథలాపూర్ బస్టాండ్ ఆధునికరణ కు నిధులు మంజూరు చేయాలని రవాణా శాఖ మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రుద్రంగి మండల కేంద్రంలో ప్రాథమికంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 103 , రైతు భరోసా క్రింద 1927 , నూతన రేషన్ కార్డుల కోసం 802, ఇందిరమ్మ ఇండ్ల కోసం 1375 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. గతంలో సాంకేతిక కారణాల వల్ల వివరాలు, దరఖాస్తుల సమర్పించని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హత మేరకు పథకాలు అమలుకు చర్యలు చేపట్టామని అన్నారు.

అనంతరం మంత్రులు కలికోట - సూరమ్మ ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేసి, ప్రాజెక్ట్ పరిధిలోని భూములకు సాగునీటిని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన ఇతర పనులకు అన్ని నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడీ మైన్స్ క్రాంతి కుమార్, కో ఆపరేటివ్ చైర్మన్ మోహన్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 220 కోట్ల రూపాయలతో ఆదర్శ మున్సిపాలిటీగా తెల్లాపూర్



**ప్రతి వార్డును అభివృద్ధికి ప్రతీకగా నిలిపాము..**
**ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి**
**ఒకే రోజు 17 కోట్ల 82 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు..**



**తెల్లాపూర్ :** తెల్లాపూర్ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 17 కోట్ల 82 దలక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్ లతో కలిసి..శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం లో ప్రజలు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల ఆర్థిక అభ్యున్నతి, అభివృద్ధికి పాటుపడిన వారే నిజమైన నాయకులు అన్నారు.

తెల్లాపూర్ మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం ప్రతి వార్డులో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధానంగా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు, రేడియల్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, జలమండలి రిజర్వాయర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ప్రతి ఒక్కరి ఆర్థిక అభ్యున్నతికి కృషి చేశామని తెలిపారు.

భవిష్యత్తులోనూ మున్సిపల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఒకే రోజు 17 కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# పరమాన్నం... పంగనామాలు



- దమ్ముంటే సీఎం, మంత్రులు గ్రామ సభలకు రావాలి
- నిర్బంధాల మధ్య గ్రామ సభలు నిర్వహించడం ఎందుకు?
- రైతు రుణమాఫీపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి
- అర్హులందరికి రేషన్, ఇందిరమ్మ సంక్షేమ పథకాలు అందించాలి
- ప్రతి మహిళకు కాంగ్రెస్ రూ.30 వేలు బాకీ పడింది
- మాజీ మంత్రి హరీశ్ రావు
- గాడిచర్లపల్లి వార్డు సభకు హాజరు



సిద్దిపేట,జనవరి 22 :

ఎన్నికల ముందు పరమాన్నం పెడతామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజలకు పంగనామాలు పెడుతున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు విమర్శించారు.సిద్దిపేట పట్టణంలోని 15 వార్డ్ గాడి చెర్లపల్లిలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని, ఏడాది కిందట దరఖాస్తు ఇస్తే ఇప్పటికీ దిక్కు లేదు, మళ్లీ ఎన్నిసార్లు దరఖాస్తులు ఇవ్వాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పాలనలో కూడా అదే పరంపర కొనసాగిస్తున్నదని విమర్శించారు. రుణమాఫీ అయింది అని రేవంత్ రెడ్డి హైదారాబాద్‌లో చెప్పడం కాదు... దమ్ముంటే ఇక్కడికి రా చూపెడతా అని హరీశ్ రావు సవాల్ విసిరారు. గాడిచర్లపల్లి చిన్న గ్రామం.. ఈ గ్రామంలో ఎంతమందికి రుణమాఫీ అయింది, ఎంతమందికి కాలేదో చూపిస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు నమ్మి ఎంతోమంది రైతులు ఆగమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి గ్రామ సభలకు రావాలని, తాను కూడా వస్తానని అన్నారు. రాష్ట్రంలో రైతులు పిట్టల్లా రాలిపోతున్నారు. వానాకాలం రైతు బంధు ఎప్పుడు వేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 15వేల రైతుబంధు ఇవ్వాలన్నారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతబంధు ఆపలేదని గుర్తు చేశారు. వెంటనే రైతులకు వానాకాలం, యాసంగి రైతుబంధు విడుదల చేయాలన్నారు. దరఖాస్తుల పేరుతో ప్రజల ఉసురు పోసుకుంటున్నారు, వెంటనే అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పేదల ఇండ్లు కూల్చడం తప్పా ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. మహిళలకు రూ. 2500 సాయం, అవ్వ, తాతలకు రూ.4 వేల పెన్షన్, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతి మహిళకు రూ. 30 వేలు బాకీ పడిందన్నారు. రేషన్ కార్డుల ఇన్ కమ్ లిమిట్ పెంచి అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు కట్టించలేదు కానీ.. హైడ్రా పేరిట డ్రామాల డి పేదలకు ఇండ్లు ను కూల్చాడని మండిపడ్డారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో ప్రభుత్వం ఉపాధి హామీ జాబ్ కార్డు, పని దినాలు ఇలా సాకులు చెప్పి కోతలు విధిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట గ్రామ, వార్డు సభల్లో ఆ ఎమ్మెల్యేలా ఫోటోలు పెట్టకుండా ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ మహిళలకు రూ.2500 ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేశాడని, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వృద్ధులకు పెన్షన్ రూ.4వేలు పెంచుతానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేశారని అన్నారు. రేవంత్ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. ఇన్ చార్జి మినిస్టర్ పేరిట కాంగ్రెస్ కార్యకర్తలకే పథకాల్లో ప్రాధాన్యం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

# రాముని కృప ప్రజలందరిపై ఉండాలి



- మాజీ మంత్రి హరీశ్ రావు
- రామచంద్ర స్వామి కల్యాణోత్సవానికి హాజరు



సిద్దిపేట,జనవరి 22 :

రాముని కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్టు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట సుభాష్ రోడ్డులో గల హనుమాన్ దేవాలయంలో జరిగిన సీతా రామ చంద్ర స్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముని కళ్యాణం వైభవంగా నిర్వహించారని, గొప్ప సుదీనం, అయోధ్య శ్రీ బాలరాముని ప్రతిష్ట జరిగిన రోజు అని గుర్తు చేశారు. సిద్దిపేట లో శ్రీరాముని కళ్యాణం జరగడం చాలా సంతోషంగా ఉందని, ఎంతో పుణ్యం గా భావిస్తున్నానని చెప్పారు. రాముని కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అంగరంగ వైభవంగా కల్యాణోత్సవం నిర్వహించిన నిర్వహకులను ఆయన అభినందించారు.

## కర్ణాటక రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి

**అమరావతి,జనవరి22:** కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన నలుగురు వేదశాల విద్యార్థులు, ఓ డ్రైవర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో దావోస్‌లో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. విషాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మంత్రాలయం వేద పాఠశాల ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన వార్త తీవ్ర ఆవేదనను కలిగించింది. హంపికి వెళ్తూ పొరుగు రాష్ట్రంలో వారి వాహనం ప్రమాదానికి గురైంది. బాధితులకు అవసరమైన వైద్య సాయం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. వేద విద్యార్థుల అకాల మరణంతో వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వేద విద్యార్థులతో పాటు డ్రైవర్ కుటుంబాన్ని కూడా కూటమి ప్రభుత్వం తరపున ఆదుకుంటాం అని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు, డ్రైవర్ మృతి చెందడంతో ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

# మిట్టపల్లిలో లొల్లి..లొల్లి





సిద్దిపేట,జనవరి 22 :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలపై బుధవారం సిద్దిపేట అర్బన్ మండలంలో మిట్టపల్లి గ్రామంలో చేపట్టిన గ్రామ సభ రసాభాసగా మారింది. అర్హుల లిస్టును అధికారులు చదువుతుండగా గ్రామస్తులు ఒక్కసారిగా అధికారుల వైపు దూసుకెళ్లారు. గ్రామసభ అర్ధాంతరంగా సభను ముగించేశారు. అనర్హులను జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామసభలో ఎమ్మార్వో సలీం, ఎంపీఓ వేణుగోపాల్, వ్యవసాయ శాఖ మండల అధికారి శ్రీనాథ్, కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ మహిళా నాయకురాలు కవిత, సొసైటీ చైర్మన్ చింతల శ్రీనివాస్, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కనకమల్లయ్య, స్థానిక నాయకులు యాదగిరి, శ్రీనివాస్, బాల్ రంగం, కుమార్, పాల్గొన్నారు.

- అధికారులపైకి దూసుకెళ్లిన గ్రామస్తులు
- అనర్హులను జాబితా నుంచి తొలగించాలంటూ డిమాండ్
- అర్ధాంతరంగా ముగిసిన గ్రామ సభ



# ప్రజాపాలనలో పేదలకు న్యాయం జరగట్లే



- ఎంపీటీసీ కంకణాల నరసింహులు
- తుక్కాపూర్,వెంకటరావు పేట లో గ్రామ సభలు
- అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించిన గ్రామస్తులు



**తొగుట,జనవరి 22 :** కాంగ్రెస్ ప్రజాపాలనలో పేదలకు న్యాయం జరగడం లేదని ఎంపీటీసీ కంకణాల నరసింహులు అన్నారు. మండలంలోని తుక్కాపూర్, వెంకటరావుపేట గ్రామ సభల్లో మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు పాల్గొన్నారు. గ్యారెంటీలపై ఎవరిని అడగాలో తెలియక ఇన్నాళ్లూ వేచిచూసిన జనం గ్రామసభల్లో ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామసభల సాక్షిగా అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. లబ్ధిదారుల జాబితాల్లో తమ పేర్లు ఎందుకు లేవంటూ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నేతలను ఎక్కడికక్కడ నిలదీశారు. అర్హులను వదిలేసి కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారినే పథకాలకు ఎంపిక చేశారని, ఇందిరమ్మ ఇండ్లకు ఒకే ఇంటి నుంచి ఇద్దరు, ముగ్గుర్ని ఎంపిక చేశారని, లేనివాళ్లను వదిలి ఉన్నోళ్లకే లబ్ధికలిగేలా జాబితాలు తయారు చేశారని అధికారులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎంపీటీసీ నిలదీశారు. గ్రామ సభలను పోలీసు పహారా మధ్య నిర్వహించారని, ప్రజలు ప్రశ్నిస్తారని, నిలదీస్తారన్న భయంతోనే సభల వద్ద పోలీసులను కాపలా పెట్టారని ఆయన విమర్శించారు.గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని నిలదీశారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి



- దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి
- పోతారంలో లోహిత్ సాయి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- పోతారం ప్రాథమిక పాఠశాలలో స్టీల్ బాటిల్స్ పంపిణీ
- లోహిత్ సాయి ఆస్పత్రి యాజమాన్యానికి అభినందన

సిద్దిపేట,జనవరి 22 :

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. దుబ్బాక మండలం పోతారం గ్రామంలో లోహిత్ సాయి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ బాటిల్స్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ బదులు జ్యూట్ బ్యాగులు వాడాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పౌష్టికాహారం తీసుకోవాలని, రోజూ ఆటలు ఆడాలని



విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డా భాస్కర్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ భార్గవ్



- భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలి
- రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో ఇర్కోడ్ విద్యార్థికి రెండో ర్యాంకు
- అభినందించిన సీపీ డా.అనురాధ

సిద్దిపేట,జనవరి 22 :

హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో ఇర్కోడ్ మోడల్ స్కూల్ కు చెందిన పదో తరగతి విద్యార్థి భార్గవ్ రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించాడు. బుధవారం భార్గవ్ ను సీపీ డా. అనురాధ అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.

భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థినీ విద్యార్థులు ఒక గోల్ ఏర్పాటు చేసుకొని చదువులో ముందుకు సాగాలన్నారు. భార్గవ్ ను ప్రోత్సహించిన స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ గౌడ్, సోషల్ సబ్జెక్టు టీచర్లు స్నేహలత, శ్రీదేవి, అబ్బాయి తల్లిదండ్రులను సీపీ అభినందించారు.

# ప్రజలు మెచ్చేలా సీఎం పాలన

- కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి
- ఇమామ్ బాద్ లో గ్రామ సభ



సిద్దిపేట,జనవరి 22 :

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలు మెచ్చేలా ప్రజాపాలన కొనసాగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట మున్సిపల్ పరిధి 15 అవార్డు ఇమాంబాద్ జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని లబ్ధిదారుల ఎంపికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడారు. గత ప్రభుత్వం ఏనాడు ఏ సంక్షేమ పథక లబ్ధిదారులను ప్రజల సమక్షంలో ఎంపిక చేసిందా అని ప్రశ్నించారు. రాజకీయాలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని గ్రామసభ నిర్వహిస్తే ఇక్కడ కూడా కొంతమంది కావాలని రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల జాబితాలో అర్హులను అనర్హులుగా గుర్తిస్తే వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే అనర్హులు ఎవరైనా అర్హులుగా లిస్టులో ఉంటే అధికారులకు సమాచారం ఇవ్వవచ్చునని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరూ అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాతూరి సులోచన శ్రీనివాస్ రెడ్డి, ఆర్పీ నాగలక్ష్మి, అంగన్వాడీ టీచర్ సంధ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోడూరు లక్ష్మి, పిడిశెట్టి బుచ్చిరాములు, నాయిని సురేందర్ రెడ్డి, జక్కుల రాజయ్య, కోడూరి రాజయ్య, మార్క చంద్రశేఖర్, ఉప్పెన రాజశేఖర్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మెరిడియన్ పాఠశాలలో ఓనం పండుగ సంబరాలు






- ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన

సిద్దిపేట,జనవరి 22 :

కేరళ రాష్ట్ర సంప్రదాయ పండుగైన ఓనంను బుధవారం మెరిడియన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కేరళ సాంప్రదాయ వేషధారణలో ఆకట్టుకున్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, రకరకాల పిండి వంటలు, ఆచార సాంప్రదాయాలకు సంబంధించిన వివిధ విషయాలను ప్రదర్శించారు. సీబీఎస్ఈ కరికులంలో భాగంగా రకరకాల పండుగలను వారి ఆచార సాంప్రదాయాలను విద్యార్థులకు సబ్జెక్టు రూపంలో తెలియజేయాలనే దృక్పథంతో ప్రతి సంవత్సరము వివిధ రాష్ట్రాల పండుగలను, ఆయా రాష్ట్రాల ప్రజల వేషధారణలను, అలవాట్లను విద్యార్థులకు తెలియజేసేందుకు పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపల్ రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ పేట లో గ్రామ సభ బహిష్కరణ



- అధికారులపై ప్రజలు,బిఆరెస్ నాయకుల ఆగ్రహం
- అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తాం :ఇన్ చార్జి అధికారి సత్యనారాయణ



**నంగునూరు, జనవరి 22** రాజగోపాల్ పేట గ్రామంలో గ్రామ సభను గ్రామస్తులు బహిష్కరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు సంక్షేమ పథకాలకు లబ్ధిదారులకు గుర్తించేందుకు గాను బుధవారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో అర్హుల జాబితా ప్రకటించారు. చాలా మంది పేర్లు లేకపోవడంతో గ్రాణ సభ రసాభాసగా మారింది. ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న వారందరికీ ఎందుకు రాలేదని ప్రజలు బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఇన్ చార్జి అధికారి సత్యనారాయణ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో ఇప్పటివరకు కూడా రాజగోపాల్ పేటలో రూపాయి అభివృద్ధి కూడా జరగలేదని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరుతో సంవత్సర కాలం కాలయాపన చేసిందని, ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని వారు. అన్నారు. గ్రామ సభను బహిష్కరిస్తున్నామంటూ గ్రామస్తులు అధికారికి లేఖను అందజేశారు.

# కర్ణాటకలో రోడ్డు ప్రమాదం - ఐదుగురు కబళించిన మృత్యువు

## మృతుల్లో నలుగురు వేదపాఠశాలకు చెందిన విద్యార్థులు

**అమరావతి,జనవరి22:**కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం వేద పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వారితో పాటు డ్రైవర్ కూడా మృత్యువు వారిన పడ్డాడు. వీరు ప్రయాణిస్తున్న కారు కర్ణాటక లోని రాయచూరు జిల్లా సిందనూరు సమీపంలో టైరు పేలి పల్టీలు కొట్టింది. దీంతో సుజయింద్ర, అభిలాష, హైవదన, డ్రైవర్ శివ అక్కడికక్కడే మృతి చెందారు. గాయపడిన ఐదుగురిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కర్నాటక లోని కొప్పళ జిల్లా ఆనేగొంది శ్రీ రఘునందనతీర్థ ఆరాధనోత్సవాలు ఈ రోజు ఉదయం 10 గంటలకు ఆరాధన ఉండడంతో రాత్రి మంత్రాలయం నుంచి తుఫాన్ వాహనం లో డ్రైవర్ తో 11 మంది బయలుదేరారు. కర్ణాటక లోని రాయచూరు జిల్లా సిందనూరు సమీపంలో తుఫాన్ వాహనం టైరు పేలి రొడ్డు పై పల్టీలు కొట్టడంతో ఈ ఘటన జరిగింది. మృతులంతా మంత్రాలయం కు చెందిన వారిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. కాగా కర్ణాటకలోనే మరో ఘోర ప్రమాదం జరిగింది. ఉత్తర కన్నడ జిల్లా యల్లాపూర్ తాలుకాలోని గుల్లాపుర ఘట్ట జాతీయ రహదారిపై కూరగాయల లోడుతో వెళుతోన్న లారీ బోల్తా పడింది. దీంతో 10 మంది అక్కడికక్కడే మృతి చెందారు. సావనూర్ నుంచి యల్లాపూర్ వెళుతుండగా ట్రక్కు 50 మీటర్ల లోయలో పడిపోవడంతో ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా శ్రీమంతం వేడుకలు



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జ్:**కౌటాల మండలంలోని బోధంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చారి రోహితకు శ్రీమంతం జరిగింది. చీపురుదుబ్బ సెంటర్ అయినా అంగన్వాడి ఉపాధ్యాయురాలు చారి పద్మ ఘనంగా శ్రీమంత వేడుకల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎన్ఎమ్ , ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు తమ వంతుగా వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు చారి పద్మ మాట్లాడుతూ గర్భిణీలకు ఎటువంటి సందర్భంలోనైనా ముందుంటానని, గర్భిణులు ఆరోగ్యంగా ఉండడానికి తమ వంతు సలహాలు ,సూచనలు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంటర్ చుట్టుపక్కల మహిళలు, విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఏఎస్ఓ నవీన్..**



**నారాయణఖేడ్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట జనవరి 22** ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యాశాఖ జిల్లా ఏఎస్ఓ నవీన్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మూసాపేట స్కూల్ కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఎఫ్ ఎల్ ఎన్ బోధన విధానం పై అనుసరించాల్సిన పలు విషయాల గురించి ఉపాధ్యాయులకు ఆయన పలు సూచనలు సలహాలు చేశారు.. ఆన్ లైన్ ఎంట్రీ.. పాఠశాల అకాడమిక్ అంశాలకు సంబంధించిన వివరాల గురించి సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

# సామాజిక సమరసత ను అందరూ పాటించాలి

**ప్రధానాచార్యులు వీరప్ప**



**నారాయణఖే డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట్ జనవరి 22**

. సామాజిక సమరసత లో భాగంగా సమాజంలో అందరూ సమానమే అనే విధంగా పాటించాలని పెద్ద శంకరంపేట శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యులు వీరప్ప అన్నారు... బుధవారం పేటలోని శ్రీ సరస్వతి శిక్ష మందిర్ లో కర్మచారిని విట్టా బాయ్.. వాహన చోదకుడు బాగయ్య.. అనుచరుడు అనంతస్వామి లను పాఠశాల తరపున సన్మానం చేశారు.. మాతృ పితృ భావనలతో అందరిని పలకరించాలన్న ఉద్దేశంతో అందరూ కుటుంబ సభ్యులుగా పలకరింపు చేయాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి క్రాంతిలాల్ ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు.. మధు.. అకాడమిక్ ఇంచార్జ్ లక్ష్మీనారాయణ ఆచార్య బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కన్నెత్తి చూసినా ఊరుకోం

**కార్యాలయాలపై దాడి చేసే దరిద్ర్యపు సంస్కృతి కాంగ్రెస్‌ది : కల్వకుంట్ల కవిత**

**నల్లగొండ,జనవరి22:** బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై కన్నెత్తి చూసినా ఊరుకునే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత.. 60 లక్షల మంది సైనికులు ఉన్న కుటుంబం తమ బీఆర్ఎస్ పార్టీ అని, తమ పార్టీ కార్యాలయాలపై, ఇళ్లపై దాడులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తమ పార్టీ కార్యకర్తలు తలుచుకుంటే తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి కూడా ఉండదని హెచ్చరించారు. ఖబర్దార్ కాంగ్రెస్ నాయకులారా.. జాగ్రత్తగా ఉండండి, ఇంకోసారి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వైపు కన్నెత్తి చూసినా పార్టీ కార్యకర్తలు ఊరుకోరు అంటూ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. రౌడీ మూకలతో ఇతరుల పార్టీ కార్యాలయాలపై దాడి చేసే దరిద్రపు సంస్కృతి తమది కాదని చెప్పారు.

మూసీ మురికిమయం కావడానికి కారకులు ఎవరో ప్రజలు ఇప్పటికైనా గుర్తించాలని కవిత చెప్పారు. రాష్ట్రాన్ని 60ఏళ్లు పాలించిన పారిశ్రామిక వ్యర్థాలు మూసీలో కలుస్తుంటే కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. హైదరాబాద్ కు దగ్గర్లో ఉన్న కొండపోచమ్మ సాగర్ ను వదిలేసి దూరంగా ఉన్న మల్లన్న సాగర్ నుంచి మూసీ – గోదావరి అనుసంధానం చేస్తామని ప్రభుత్వం అనడం సరికాదన్నారు. మూసీని కాంగ్రెస్ నాయకులు ఏటీఎంగా మార్చుకోవాలని చూస్తున్నారని కవిత ఆరోపించారు. కాంట్రాక్టర్ల కోసమే ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపడుతోందన్నారు. అందులో భాగంగానే అనుసంధాన ప్రాజెక్టు వ్యయాన్ని రూ.7,500 కోట్లకు పెంచారని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. కొండపోచమ్మ నుంచి మూసీ అనుసంధానం చేసే ఆస్కారం ఉన్నప్పటికీ ఈ కొత్త ప్రాజెక్టు ఎందుకని అడిగారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య భగ్గుమన్న విభేదాలు

- ప్రోటోకాల్ విషయంపై బిఆర్ఎస్ నేతల మండిపాటు
- ఏడాది కాలంగా దరఖాస్తులే సేకరిస్తారా అంటూ
- కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డ బిఆర్ఎస్ కౌన్సిలర్



**వికారాబాద్ జనవరి 22 :** ప్రోటోకాల్ విషయం పై కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న వార్డు సభ నిర్వహించారు.ఈ సభలో కాంగ్రెస్ ప్రోటోకాల్ పాటించాలని దొంగలు కాంగ్రెస్ నాయకులు అంటూ ఒక్కసారిగా ఆగ్రహానికి గురయ్యాడు దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చేసుకుంది.వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలోని చోటు చేసుకుంది తాండూరు పట్టణంలోని 13వ వార్డులో వార్డు సభ నిర్వహించడం జరిగింది.ఈ సభకు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి,వార్డు కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి,లతో పాటు,బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీ ల నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, చైర్ పర్సన్ స్వప్న పరిమళ్‌లు, మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ హాయాంలో ఏమాత్రం 13వ వార్డు అభివృద్ధి చెందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకా వార్డుకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో చిలక వాగు కబ్జా నుండి విడిపించడం జరిగిందనడంతో ఒక్కసారి ఆగ్రహానికి గురైన కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి, వారి వాక్యాలను ఖండించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ పథకాలను దృష్టిలో పెట్టుకొని నిర్వహించిన వార్డు సభలో కనీస ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ నాయకులు హిస్టరీతిలో వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు సంవత్సరం గడిచిన నెరవేర్చక పోవడమే కాకుండా ప్రజా ప్రభుత్వమైనా గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని ఆయన మండిపడ్డారు.కౌన్సిలర్ గా చిలుక వాగుని అన్ని రకాలుగా అభివృద్ధి చేపడితే తనకు తెలియకుండానే దొంగల ముఠాల కాంగ్రెస్ నాయకులు, బిల్లులు తెచ్చుకున్నారంటూ మండిపడ్డారు. తను చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు నాకు తెలియకుండా ఎలా తెచ్చుకుంటారన్నారు. నేను కౌన్సిలర్ గా ఉన్నప్పటినుండి నా వార్డులో ఎలాంటి కబ్జాలు జరగలేదన్నారు ఒకవేళ కబ్జాలు జరిగినట్టు అయితే నిరూపించాలన్నారు. తాండూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న అన్ని వార్డులతో పాటు నా వార్డును కూడా అభివృద్ధి పరిచానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ తన వార్డులో కనీసం రోడ్డు కూడా వేసుకోలేని పరిస్థితి ఉంది అలాంటిది నన్ను విమర్శిస్తారా అంటూ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన అప్పులు పెరిగాయి తప్ప అభివృద్ధి చెందలేదని ఎద్దేవా చేశారు. అక్రమాలు అరెస్టులు గుండా గిరి కబ్జాలు అన్ని మీ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో జరుగుతున్నాయి రాష్ట్రంలో ఎక్కడ చూసినా హామీల అమలుపై ప్రశ్నించిన నాయకులను అక్రమ అరెస్టు చేయడం కేసులు పెట్టడం తప్ప తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టేది ఏమీ లేదు అన్నారు.ప్రజా పాలన అంటూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.ఏడాది కాలంలో దరఖాస్తులు సేకరించడమే తప్ప ఒక్క హామీ కూడా నెరవేర్చని పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది అంటూ కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డారు.

# పాఠశాల విద్యార్థులకు ఫైర్ బ్యాండ్ మరియు గ్యాస్ స్టవ్ డొనేషన్ గా అందజేసిన పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్



**పూడూరు మండల్ ప్రతినిధి జనవరి 22** పూడూరు మండల పరిధిలో తుర్కు ఎన్కేపల్లి గ్రామంలో పూడూరు మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో పాఠశాల చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు ఫైర్ బ్రాండ్ మరియు గ్యాస్ స్టవ్ ను పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దల ముందు పాఠశాలకు డొనేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు పెద్దమనుషులు మాట్లాడుతూ ప్రభాకర్ పాఠశాలకు చేసిన సేవకు గాని చాలా ప్రశంసించారు అదేవిధంగా పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ మా విద్యార్థులకు బ్యాండ్ గ్యాస్ స్టవ్ మాకు ఇప్పించినందుకు మా పాఠశాల తరపున అతనికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదే విధంగా మా పాఠశాల తరపున మాకు డొనేషన్ ఇచ్చిన ప్రభాకర్ ను చిరు సన్మానంతో శాలువా కప్పి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, మన గ్రామంలో పాఠశాల కే కాకుండా గ్రామంలో ఎక్కడ ఎవరికి ఏమి ఆపద వచ్చినా నా వంతు సాయం ఎప్పుడు చేస్తానని సభ ముఖ్యంగా చెప్తున్నాను. ఇంతకుముందు అంజయ్య మాట్లాడినట్టు పిల్లలకు బెడ్ సీట్లు కావాలని అడిగాడు ఎందుకు కానీ జరగబోయే 26 జనవరి లోపు బెడ్ సీట్లు అందిస్తానని చెప్తున్నాను. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయ బృందం అంగన్వాడి టీచర్ యాదమ్మ

# యూజర్లకు ఎయిర్‌టెల్ షాక్

**న్యూఢిల్లీ,జనవరి22:** ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ యూజర్లకు షాకిచ్చింది. ఇప్పటికే అందిస్తున్న రెండు రీఛార్జి ఎ÷–లాన్లపై ఇచ్చే డేటాను తొలగించింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్లు తీసుకురావాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌టెల్ రూ.509 ఎ÷–లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రీఛార్జితో అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్, 900 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఇక రూ.1,999 రీఛార్జి ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్ 365 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రెండు రీఛార్జి ప్లాన్లపై ఇంతకు ముందు డేటా కూడా అందించేది. తాజాగా ఆ సదుపాయాన్ని తొలగించింది. త్వరలోనే జియో కూడా అదే బాటలో పయనించే అవకాశం ఉందని తెలుస్తోంది. అది అందిస్తున్న రూ.479, రూ.1999 ఎ÷–లాన్లపై డేటా తొలగించే అవకాశం ఉందని ఓ టిప్‌స్టర్ పేర్కొన్నారు.

ప్రస్తుతం దాదాపు అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్సెమ్మెస్‌తో పాటు డేటా కలగలిపిన ఎ÷–లాన్‌లు అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అవసరం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో రీఛార్జి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ఎ÷–లాన్లు తీసుకురావాలని ఆయా కంపెనీలను టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) తాజాగా ఆదేశించింది. స్పెషల్ టారిఫ్ వోచర్లు తీసుకురావాలంటూ సూచించింది.

# ఏడు పాయింట్లతో ఆప్ మేనిఫెస్టో

**బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్లాన్**

**న్యూఢిల్లీ,జనవరి22:**ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీలు ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడుతున్నాయి. ఈసారి అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొంటోంది. పేద, మధ్య తరగతి ప్రజలను తమ వైపునకు తిప్పుకునేలా ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల హామీలను గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మధ్య తరగతి ప్రజలను ఆకట్టుకునే ఏడు అంశాలను ఈ మేనిఫెస్టోలో పెంచుపర్చారు. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లతో బీజేపీని ఆప్ కేంద్ర ప్రభుత్వం ముందుంచిన ఏడు డిమాండ్లు ఇవే..కేంద్ర బడ్జెట్‌లో ఎడ్యుకేషన్ కేటాయింపులను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలి. ప్రైవేట్ స్కూల్ ఫీజులపై ప్రభుత్వ నియంత్రణలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఉన్నత విద్య చదివే వారికి సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలి. హెల్త్ బడ్జెట్‌ను 10 శాతానికి పెంచాలి. అలాగే ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లింపులపై పన్ను రద్దు చేయాలి. ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుత రూ.7 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలి. నిత్యావసర సరకులపై జీఎస్టీని ఎత్తివేయాలి. సీనియర్ సిటిజన్లకు బలమైన రిటైర్మెంట్ ప్లాన్, పెన్షన్ స్కీమ్స్ తీసుకురాలి.

# ట్రంపరితనంతో... లాభమెంత..నష్టమెంత?

ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు...కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనా లను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామంది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండింది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్–1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణంగా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి– పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి.

దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల అమెరికాకు వచ్చే లాభం ఎంతన్నది ఆయన చేస్తున్న వాదనగా ఉంది.కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్– ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్,అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ– జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బ్లలెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది.

# స్టార్ బౌలర్ కెరీర్ క్లోజ్.. అంతా బీసీసీఐగంభీర్ ప్లాన్ ప్రకారమే



ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదలతో ఆడుతూ భారత జట్టుకు ఎన్నో విజయాలు అందించిన ఆటగాడతను. 150కి పైగా ఇంటర్నేషనల్ మ్యాచుల్లో ఆడిన ఆ స్టార్ బౌలర్.. 217 వికెట్లు పడగొట్టాడు. వైట్‌బాల్ మ్యాచుల్లో అతడు బంతిని గింగిరాలు తిప్పుతుంటే తోపు బ్యాటర్లు కూడా భయపడేవారు. ఈ స్పిన్నర్‌తో మనకెందుకని వెనకడుగు వేసేవారు. అతడి తెలివి, చాకచక్యం, వ్యూహాలను చూసి భయపడేవారు. ఫామ్, ఫిట్‌నెస్.. ఇలా ఏది చూసుకున్నా టాప్‌లో ఉన్న ఆ క్రేజీ స్పిన్నర్ మరెవరో కాదు.. యుజ్వేంద్ర చాహల్. భారత జట్టుతో పాటు ఐపీఎల్‌లో ఆడుతూ ఎంతో మంది మనసులు చూరగొన్న ఈ బౌలర్ కెరీర్ దాదాపుగా ముగిసినట్లేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బీసీసీఐతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ తీరు వల్లే చాహల్‌కు ఈ పరిస్థితి తలెత్తిందని అంటున్నారు. ఫైల్ క్లోజ్!చాంపియన్స్ ట్రోఫీ-2025 కోసం బీసీసీఐ ప్రకటించిన టీమిండియా స్క్వాడ్‌లో చాహల్‌కు చోటు దక్కలేదు. గాయం నుంచి కోలుకున్న ఏస్ పేసర్ మహ్మద్ షమి, చైనామన్ కుల్దీప్ యాదవ్‌ను టీమ్‌లోకి తీసుకున్నారు. కానీ చాహల్‌ను మాత్రం పక్కన పెట్టేశారు. ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌కూ అతడ్ని ఎంపిక చేయలేదు. అటు డొమెస్టిక్ క్రికెట్, ఇటు ఐపీఎల్‌కు తోడుగా కౌంటీ క్రికెట్‌లోనూ దుమ్మురేపుతున్నా చాహల్‌కు మొండిచేయి చూపించింది బీసీసీఐ. దీంతో అతడి కెరీర్ ముగిసిపోయిందనే కామెంట్స్ వస్తున్నాయి. దీనిపై సీనియర్ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చాహల్ ఫైల్‌ను బోర్డు క్లోజ్ చేసిందన్నాడు.ఎందుకీ పక్షపాతం?చాహల్ అనే కాదు.. పలువురు సీనియర్లతో బీసీసీఐ వ్యవహరిస్తున్న తీరు చర్చలకు దారితీస్తోంది. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌కూ చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో చోటు దక్కలేదు. దేశవాళీల్లో బౌలర్లకు చుక్కలు చూపిస్తున్న బ్యాటర్ కరుణ్ నాయర్‌నూ సెలెక్టర్లు పట్టించుకోలేదు. టెస్టుల్లో వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడిన జడేజా, రోహిత్, కోహ్లీని ఏమీ అనకపోవడం, ఉన్నపళంగా రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ తీసుకోవడం కూడా కొత్త డిస్కషన్స్‌కు దారితీసింది. ఇప్పుడు చాహల్‌ను పట్టించుకోకపోవడం ద్వారా అతడి కెరీర్‌ను క్లోజ్ చేసిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. బోర్డు-కోచ్ గంభీర్ కొందరు స్టార్ల విషయంలో మెతక వైఖరితో.. మరికొందరి విషయంలో పగబట్టినట్లుగా వ్యవహరించడం కరెక్ట్ కాదనే కామెంట్స్ వస్తున్నాయి.

# ‘చాంపియన్స్’ ముందు ధనాధన్ విందు



ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం అందరూ ఎదురు చూస్తుండగా.. అంతకంటే ముందే భారత్-ఇంగ్లండ్ జట్లు ధనాధన్ పోరుతో అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇరు జట్లలోనూ...‘చాంపియన్స్’ ముందు ధనాధన్ విందు రాత్రి 7 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో.. ఇంగ్లండ్‌తో తొలి టీ20 నేడు ఏడాది విరామం తర్వాత బరిలోకి షమి జోష్‌లో టీమిండియాకోల్‌కతా: ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం అందరూ ఎదురు చూస్తుండగా.. అంతకంటే ముందే భారత్-ఇంగ్లండ్ జట్లు ధనాధన్ పోరుతో అలరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇరు జట్లలోనూ హిట్టర్లకు కొదువ లేకపోవడంతో ఈ ఐదు టీ20ల సిరీస్ ఫ్యాన్స్‌ను మురిపించడం ఖాయమే. ఈడెన్ గార్డెన్స్‌లో బుధవారం తొలి మ్యాచ్ జరుగనుంది. కోహ్లీ, రోహిత్‌లేకున్నా సూర్యకుమార్ నేతృత్వంలోని యువ భారత్ టీ20ల్లో అదరగొడుతోంది. అటు పర్యాటక ఇంగ్లండ్ కూడా యువకులతో నిండి ఉంది. ప్రస్తుత జట్టులోని 8 మంది ఆటగాళ్లకు భారత్‌లో టీ20 మ్యాచ్ ఆడిన అనుభవం లేదు.

అంచనాలను అందుకునేందుకు..: అభిమానులతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్ దృష్టంతా ఇప్పుడు పేసర్ మహ్మద్ షమిపైనే ఉంది. 2023 వన్డే వరల్డ్‌కప్‌లో విశేషంగా రాణించిన తను ఆ తర్వాత గాయంతో జట్టుకు దూరమయ్యాడు. సుదీర్ఘ విరామం తర్వాత కోలుకుని దేశవాళీల్లో మెరుగ్గా రాణించి సెలెక్టర్లను ఆకర్షించాడు. దీంతో ఇంగ్లండ్‌తో సిరీసలతో పాటు చాంపియన్స్ ట్రోఫీకి కూడా ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో తాజా సిరీస్ అతడికి అత్యంత కీలకం కానుంది. ఏడాది తర్వాత తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతుండడంతో షమి మైదానంలో ఎలా రాణిస్తాడనేది తేలాల్సి ఉంది. బుమ్రా గాయంతో బాధపడుతున్న వేళ షమి అంచనాలకు తగ్గట్టు రాణించాల్సి ఉంది. అలాగే తను ఈ ఫార్మాట్‌లో 2022 టీ20 వరల్డ్‌కప్ సెమీసలో చివరిసారి ఆడడం గమనార్హం. ఇక వైస్‌కెప్టెన్ హోదాలోనూ అక్షర్‌కిది తొలి మ్యాచ్ కానుంది. గతేడాది టీ20 మెగా టోర్నీలో తను ఆల్‌రౌండర్‌గా ఆకట్టుకున్నాడు. దక్షిణాఫ్రికాపై వరుసగా రెండు టీ20 సెంచరీలు బాదిన కీపర్ శాంసన్‌తో పాటు తిలక్ వర్మ కూడా భీకర ఫామ్‌లో ఉన్నాడు. ఆసీస్ గడ్డపై టెస్టు సెంచరీ బాదిన నితీశ్ కుమార్ తుది జట్టులో చోటు కోసం ఎదురుచూస్తున్నాడు. కెప్టెన్ సూర్య, రింకూ, హార్దిక్‌లతో కలిపి ఓవరాల్‌గా భారత బ్యాటింగ్ పటిష్ఠంగా కనిపిస్తోంది. అలాగే స్పిన్ త్రయం అక్షర్, వరుణ్, బిష్ణోయ్ ఇంగ్లండ్‌ను కట్టడి చేస్తే ఇక తిరుగే ఉండదు.తొలిసారి మెకల్లమ్ శిక్షణలో..: పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో కోచ్ బ్రెండన్ మెకల్లమ్ ఆధ్వర్యంలో మొదటిసారి ఇంగ్లండ్ బరిలోకి దిగబోతోంది. టెస్టుల్లోనే బజ్‌బాల్ గేమ్‌తో ఆట స్వరూపాన్ని మార్చిన మెకల్లమ్ భారత్‌తో పొట్టి పోరుకు ఎలాంటి వ్యూహాలు రచిస్తాడనేది ఆసక్తికరంగా మారింది. ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించడంతో బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ ఓపెనర్లుగా రానున్నారు. కేకేఆర్ మాజీ ఆటగాడైన సాల్ట్‌కు ఈడెన్ గ్రౌండ్‌పై చక్కటి అవగాహన ఉంది. టోప్లే, కర్రాన్, విల్ జాక్స్ జట్టులో లేకపోయినా 21 ఏళ్ల జాకబ్ బేథెల్‌పై జట్టు నమ్మకం పెట్టుకుంది. తను ఆడిన ఏడు టీ20ల్లో 57.66 సగటుతో ఉన్నాడు. ఇక షమి మాదిరిగానే గాయం నుంచి కోలుకున్న పేసర్ జోఫ్రా ఆర్చర్ రాణింపుపై పర్యాటక జట్టు దృష్టి సారించింది. మిడిలార్డర్‌లో కెప్టెన్ బట్లర్, బ్రూక్, లివింగ్‌స్టోన్ కీలకం కానున్నారు.తుది జట్లు (అంచనా)

భారత్: శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ (కెప్టెన్), హార్దిక్, రింకూ సింగ్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ షమి.ఇంగ్లండ్: డకెట్, సాల్ట్, బట్లర్ (కెప్టెన్), బ్రూక్, లివింగ్‌స్టోన్, బేథెల్, ఒవర్టన్, అట్కిన్సన్, ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ ఉడ్.పిచ్, వాతావరణంగతేడాది ఈడెన్‌లో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌ల సగటు స్కోరు 198. ఎనిమిది సార్లు ఇక్కడ 200o స్కోర్లు నమోదు కావడం విశేషం. నేటి మ్యాచ్‌లోనూ పరుగుల వరద పారడం ఖాయమే. మంచు ప్రభావం అధికం కావడంతో టాస్ నెగ్గిన జట్టు బౌలింగ్ తీసుకునే చాన్సుంది.కుటుంబ సభ్యులు ఉండాల్సిందే..ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్

కోల్‌కతా: విదేశీ పర్యటనల్లో క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యులు ప్రయాణిస్తే వచ్చే నష్టమేమీ ఉండదని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవల బీసీసీఐ తమ ఆటగాళ్ల వెంట కుటుంబాలను తీసుకెళ్లడంపై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. తీరిక లేని షెడ్యూల్‌తో ఆటగాళ్లు తమ కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తోందని, ఈ నేపథ్యంలో వారి చెంత ఫ్యామిలీ ఉంటే మానసికంగా బలంగానూ ఉంటారని తెలిపాడు. కుటుంబ సభ్యులు ఆటపై ప్రభావం చూపుతారని తానైతే అనుకోవడం లేదని బట్లర్ స్పష్టం చేశాడు.

# లోన్ తీసుకుంటున్నారా? ఇవి తప్పక తెలుసుకోండి..




డబ్బు అత్యవసరమా? పర్సనల్ లోన్ తీసుకోవాలని భావిస్తున్నారా? అయితే లోన్ తీసుకోవడానికంటే ముందే కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి. లేదంటే.. లోన్ తీసుకున్న తరువాత మీరు ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. ఈ విషయాలు తెలుసుకుని, బ్యాంకు వారిని తప్పక అడగాల్సిన అంశాలివి. ఒకవేళ మీరు బ్యాంకు నుంచి సమాచారం తెలుసుకోకపోతే మీరే నష్టపోయే అవకాశం ఉంటుంది.

ఆర్థికంగా ఇబ్బంది ఎదురైనప్పుడు అప్పులు తీసుకోవడం సహజం. పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమైతే.. చాలా మంది బ్యాంకులను ఆశ్రయిస్తారు. బ్యాంకు ద్వారా అవసరమైన లోన్ తీసుకుని.. అప్పులు తీర్చడం సహా ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. బ్యాంకు ద్వారా పర్సనల్ లోన్ తీసుకోవడం చాలా ఈజీ కూడా. అయితే, పర్సనల్ లోన్స్‌కి కొన్ని ఛార్జీలను బ్యాంకులు వసూలు చేస్తాయి. ఈ విషయాన్ని బ్యాంకు అధికారులు స్వయంగా చెప్పరు. కానీ, పర్సనల్ లోన్ తీసుకోవాలని భావించే వారు తప్పనిసరిగా ఆ ఛార్జీలకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాలి. పర్సనల్ లోన్‌కు సంబంధించి బ్యాంకుల రూల్స్ ఓసారి చూద్దాం.ప్రాసెసింగ్ ఛార్జీలు: పర్సనల్ లోన్ ఇచ్చే బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు.. ప్రాసెసింగ్ ఛార్జీలను వసూలు చేస్తాయి. ఈ రుసుము సాధారణంగా లోన్ మొత్తంలో 1% నుండి 3% వరకు ఉంటుంది. రుణం మంజూరు చేయడానికి ముందు ఈ రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఇది మీ లోన్ అమౌంట్‌లో కట్ అవుతుంది. అందుకే.. ఈ ఛార్జీలను తప్పనిసరిగా తెలుసుకోవాలి.లేట్ పేమెంట్ పెనాల్టీ: మీరు లోన్ తీసుకుని.. ఈఎంఐ సకాలంలో చెల్లించకపోతే బ్యాంకులు పెనాల్టీని విధిస్తాయి. వివిధ బ్యాంకులు తమ నిబంధనల ప్రకారం ఈ ఛార్జీలను నిర్ణయిస్తాయి. అయితే, దీనిపై బ్యాంకులు ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వవు. అందుకే.. వీటి గురించి ముందుగానే తెలుసుకోవాలి. అలాగే.. ఈ పెనాల్టీలను నివారించాలంటే.. టైమ్ ప్రకారం ఈఎంఐలు చెల్లించాల్సి ఉంటుంది.స్టేట్‌మెంట్ కాపీపై ఛార్జీలు: పర్సనల్ లోన్‌లపై స్టేట్‌మెంట్ కాపీని జారీ చేసినందుకు ఛార్జీలు విధిస్తారు. ఈ రుసుమును బ్యాంకు నిర్ణయిస్తుంది. సాధారణంగా బ్యాంకులు 100 నుంచి 500 రూపాయలు వసూలు చేస్తాయి. పర్సనల్ లోన్ స్టేట్‌మెంట్ అన్ని రుణ సంబంధిత లావాదేవీల రికార్డును కలిగి ఉంటుంది. ఇందులో వడ్డీ రేటు, బకాయి, పేమెంట్ హిస్టరీ, గడువు తేదీ, ఇతర ఛార్జీలకు సంబంధించిన వివరాలన్నీ ఉంటాయి. ఇతర పన్నులు: పర్సనల్ లోన్ ప్రాసెసింగ్ ఛార్జీలు, ప్రీ-పేమెంట్ ఛార్జీలు, ఎన్‌రోల్‌మెంట్ ఛార్జీలు మొదలైన వాటిపై వర్తిస్తుంది. ఈ పన్నులు మీ లోన్‌ను పెంచుతాయి. వాస్తవానికి, పర్సనల్ లోన్ వడ్డీ రేట్లపై %+ూ% వర్తించదు.ప్రస్తుత కాలంలో లోన్స్ తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. బ్యాంకులు కస్టమర్లకు వివిధ రకాల రుణాలను అందిస్తున్నాయి. రుణ గ్రహీతలు రుణాన్ని పొందే ముందు ప్రీ పేమెంట్ నియమాలు, వడ్డీ రేటు, ఇతర ఛార్జీలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి.

## భారత్-ఇంగ్లండ్ టీ20 సిరీస్.. మ్యాచ్ టైమింగ్స్‌లైవ్ స్ట్రీమింగ్ డీటెయిల్స్ ఇవే..



నిన్న మొన్నటి వరకు టెస్టుల మీద టెస్టులు ఆడుతూ ఫుల్ బిజీగా ఉండేది టీమిండియా. వరుసగా బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో లాంగ్ ఫార్మాట్ మ్యాచ్‌లు ఆడి అలసిపోయారు ఆటగాళ్లు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ముగిశాక స్వదేశానికి చేరుకున్న ప్లేయర్లు కొన్ని వారాలు విశ్రాంతి తీసుకొని తిరిగి ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఇంగ్లండ్‌తో సిరీస్ కోసం జోరుగా సాధన చేశారు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇవాళ జరిగే తొలి టీ20తో సిరీస్‌కు తెరలేవనుంది. 5 టీ20ల ఈ సిరీస్‌ను గెలుచుకోవాలని అటు బట్లర్ సేన, ఇటు సూర్య సేన పంతంతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ పొట్టి సిరీస్ మ్యాచులు ఎక్కడ చూడాలనేది ఇప్పుడు తెలుసుకుందాం..ఆ ఓటీటీలోనే..!భారత్-ఇంగ్లండ్ ఫస్ట్ టీ20 మ్యాచ్ జనవరి 22, బుధవారం సాయంత్రం 7 గంటలకు మొదలవనుంది. 6.30 గంటలకు టాస్ వేస్తారు. ఈ మ్యాచులు స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రసారం అవుతాయి. స్టార్ స్పోర్ట్స్ 1, స్టార్ స్పోర్ట్స్ హిందీ, స్టార్ స్పోర్ట్స్ తమిళ్, స్టార్ స్పోర్ట్స్ తెలుగు, స్టార్ స్పోర్ట్స్ కన్నడ చానళ్లలో ఈ సిరీస్ మ్యాచుల్ని చూడొచ్చు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ స్ట్రీమింగ్ చేయొచ్చు. కాగా, ఈ సిరీస్‌లోని రెండో టీ20 జనవరి 24న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. మూడో మ్యాచ్ జనవరి 27న చిన్నస్వామి స్టేడియం (బెంగళూరు), నాలుగో టీ20 జనవరి 29వ తేదీన సర్దార్ పటేల్ స్టేడియం (అహ్మదాబాద్)లో జరుగుతాయి. ఈ సిరీస్‌లోని ఆఖరి మ్యాచ్‌కు ఉప్పల్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఫిబ్రవరి 1న ఆ మ్యాచ్ జరగనుంది.

## 5 పరుగులకే 5 వికెట్లు



అరంగేట్రం లెఫ్టామ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ (5/5) హ్యాట్రిక్ సహా ఐదు వికెట్లతో విజృంభించడంతో.. అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది...5 పరుగులకే 5 వికెట్లు స్పిన్నర్ వైష్ణవి సూపర్ ఫీట్అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్ యువ భారత్‌కు రెండో విజయం 10 వికెట్లతో మలేసియా చిత్తు కౌలాలంపూర్: అరంగేట్రం లెఫ్టామ్ స్పిన్నర్ వైష్ణవి శర్మ (5/5) హ్యాట్రిక్ సహా ఐదు వికెట్లతో విజృంభించడంతో.. అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. మంగళవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో భారత్ 10 వికెట్లతో ఆతిథ్య మలేసియాను చిత్తు చేసింది. మొదట మలేసియా 14.3 ఓవర్లలో 31 పరుగులకే కుప్పకూలింది. వైష్ణవితోపాటు ఆయుషి శుక్లా (3/8) వికెట్ల వేటను కొనసాగించడంతో.. మలేసియా బ్యాటర్ ఒక్కరు కూడా రెండంకెల స్కోరును అందుకోలేక పోయారు. మన బౌలర్లు వేసిన 10 వైడ్‌లతో కలిపి ఎక్స్‌ట్రాలే టాప్ స్కోర్ అంటే ఆధిపత్యం ఏవిధంగా సాగిందో అర్థం చేసుకోవాలి. పిచ్ నుంచి లభిస్తున్న టర్న్, బౌన్స్‌ను సద్వినియోగం చేసుకొన్న శర్మ.. కేవలం 5 పరుగులే ఇచ్చి 5 వికెట్లతో మలేసియా బ్యాటింగ్ వెన్నువిరిచింది.14వ ఓవర్‌లో నూర్ అయిన్ బింటీ రోస్లాన్ (3), నూర్ ఇస్మా దానియా (0), సీటి నజ్వా (0)ను వరుసగా అవుట్ చేసిన వైష్ణవి ఆడిన తొలి మ్యాచ్‌లోనే హ్యాట్రిక్ నమోదు చేసింది. ఛేదనలో భారత్ 2.5 ఓవర్లలో 32/0 స్కోరు చేసి గెలిచింది. ఓపెనర్లు గొంగడి త్రిష (12 బంతుల్లో 5 ఫోర్లతో 27 నాటౌట్), కమలిని (4 నాటౌట్) 103 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించారు. మొత్తంగా మ్యాచ్ కేవలం 18 ఓవర్ల లోపలే ముగియడం విశేషం.

## చివర్లో కొనుగోళ్లు.. సెన్సెక్స్ 500 పాయింట్లు జంప్



మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు బుధవారం చాలా వరకు నిస్తేజంగా కదలాడాయి. ముఖ్యంగా మిడ్ అండ్ స్మాల్ క్యాప్స్ రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. అయితే చివర్లో ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో సూచీలు లాభాల్లోకి దూసుకొచ్చాయి. మంగళవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు బుధవారం చాలా వరకు నిస్తేజంగా కదలాడాయి. ముఖ్యంగా మిడ్ అండ్ స్మాల్ క్యాప్స్ రంగాల్లో అమ్మకాలు వెల్లువెత్తాయి. అయితే చివర్లో ఐటీ, ప్రైవేట్ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్లు జరగడంతో సూచీలు లాభాల్లోకి దూసుకొచ్చాయి. విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగిస్తుండడం, అంతర్జాతీయంగా బలహీన సంకేతాలు దేశీయ సూచీల కారణంగా బుధవారం కూడా సూచీలు స్తబ్ధుగా కదలాడాయి. అయితే చివర్లో కొనుగోళ్ల మద్దతుతో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడింది. నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. మంగళవారం ముగింపు (75, 838)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 200 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభనష్టాలతో దోబూచులాడింది. మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లు భారీ నష్టాలను చవిచూసినప్పటికీ సెన్సెక్స్, నిఫ్టీ మాత్రం నిలదొక్కుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు మొదలు కావడంతో సెన్సెక్స్ భారీగా లాభపడింది. చివరికి 566 పాయింట్లు లాభపడి 76, 404 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ 130 పాయింట్ల లాభంతో 23, 155 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో ఎమ్‌సీఎక్స్ ఇండియా, విప్రో, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఇండియా మార్ట్, మాక్రోటెక్ డెవలపర్స్, పాలీక్యాబ్, ఐసీఐసీఐ ప్రుడెన్సియల్స్ నష్టాలను చవిచూశాయి. మిడ్ క్యాప్ ఇండెక్స్ 721 పాయింట్ల భారీ నష్టాన్ని మూటగట్టుకుంది. బ్యాంక్ నిఫ్టీ 153 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 86.32గా ఉంది.

## ఐపీఓల సొమ్ము దుర్వినియోగమవుతోంది..



**ముంబై:** పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) మార్కెట్‌పై క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్ మరోసారి ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఓల ద్వారా సేకరించిన నిధులను కొన్ని కంపెనీలు దుర్వినియోగం చేస్తున్నా యన్నారు. ఇలాంటి కంపెనీలు అసలు ఐపీఓ మార్కెట్‌కే రాకుండా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు కట్టడి చేయాలని కోరారు. ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఐబీఏఐ) నిర్వహించిన ఒక సదస్సులో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఏడాది కాలంలో ఐపీఓలు జారీ చేసిన కొన్ని కంపెనీల షేర్లు వందల రెట్లు సబ్‌స్క్రైబ్ కావడం, భారీ లాభాలతో లిస్టింగ్ కావడం, తర్వాత నీరుగారి పోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సెబీ చీఫ్ బుచ్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. ఇలాంటి కంపెనీలను ఆమె ‘పంప్ అండ్ డంప్’ కంపెనీలుగా వర్ణించారు. దీనికి చెక్ పెట్టేందుకు లిస్టింగ్‌కు ముందే ఐపీఓ షేర్లలో ట్రేడింగ్‌ను అనుమతించే విషయాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిపారు.అసాధారణ దుర్వినియోగం: భారీ లాభాలతో లిస్టయిన వెంటనే పంప్ అండ్ డంప్ కంపెనీల ప్రమోటర్లు తమ వాటా షేర్లనూ భారీ లాభాలకు విక్రయించడాన్ని గుర్తు చేశారు. ఈ భారీ లాభాలను వారు తమకు సంబంధించిన వ్యక్తుల బ్యాంకు ఖాతాల ద్వారా విదేశాలకు తరలించుకు పోతున్నారన్నారు లేదా వ్యాపార అభివృద్ధి కోసం విదేశాల్లో ఏదో ఒక అల్లాటప్పా కంపెనీని లేదా యాప్‌ను కొనుగోలుకు వినియోగించినట్టు నాటకాలు వేస్తున్నట్టు తెలిపారు. వచ్చే రెండేళ్లలో దాదాపు వెయ్యికిపైగా కంపెనీలు నిధుల సేకరణ కోసం ఐపీఓలు జారీ చేయనున్నాయన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆటో డ్రైవర్ భజన్ సింగ్‌ను కలిసిన సైఫ్ అలీ ఖాన్



ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు.దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాను ఇంటికి పిలిపించుకుని కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ కుర్తా మొత్తం రక్తంతో తడిసిపోయిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.పదునైన ఆయుధంతో..సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై తన ఇంట్లో ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు.దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాను ఇంటికి పిలిపించుకుని కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ కుర్తా మొత్తం రక్తంతో తడిసిపోయిందని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.

పదునైన ఆయుధంతో..సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

# స్టార్ హీరో రామ్ చరణ్ సరసన రుద్రాక్ష మాలల పాప

సోషల్ మీడియాలో ఒక వెలుగు వెలిగిన మధ్యప్రదేశ్‌కు చెందిన మోనాలిసా భోంస్లే మాత్రం అందమంటే ఇలాగే ఉంటుందా?అన్నంతగా ఆకట్టుకుంటోంది. మహా కుంభమేళాలో రుద్రాక్ష, ముత్యాల హారాలు అమ్ముకుంటూ..సోషల్ మీడియాకు రీల్స్‌కు చిక్కిన ఈ మోనాలిసా భోంస్లే.. ఒక్కసారిగా టాక్ ఆఫ్‌ది కంట్రీగా మారిపోయింది.నేషనల్ మీడియా క్యూలు కట్టి మరి మోనాలిసాతో ఇంటర్వ్యూలు చేస్తుంది. కుంభామేళా పుణ్యమా అని ట్రెండింగ్‌లోకి వచ్చిన ఈ యువతి.. ఇప్పుడు ఓ సినిమా చాన్స్ కొట్టేసిందట. అదీ కూడా మన తెలుగు హీరోతో మూవీ చేయబోతుందట.



# రియా క్యూట్ వీడియో.. విక్రమ్ వీరధీరసూరన్ అప్‌డేట్ ఏంటో మరి..?

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్ ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇవాళ సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది.భిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్‌డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది.

చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య,




పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఒకే రోజు టీవీలోకి అమరన్, క సినిమాలు.. ప్రీమియర్ డేట్, టైం ఇవే




గతేడాది దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి హిట్స్‌గా నిలిచాయి అమరన్, క. టాలీవుడ్ యువ హీరో కిరణ్ అబ్బవరం తొలి పాన్ ఇండియా ప్రాజెక్ట్ క 1970స్ ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణగిరి గ్రామం నేపథ్యంలో సాగే పీరియాడిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో అక్టోబర్ 31న గ్రాండ్‌గా విడుదలై హిట్ టాక్ తెచ్చుకుంది.మేజర్ ముకుంద్ జీవితంలోని పలు కోణాలను ఆవిష్కరిస్తూ కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం అమరన్ అక్టోబర్ 31న తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది.ఈ రెండు సినిమాలు రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26న (ఆదివారం) ప్రీమియర్ కానున్నాయి. అమరన్ తెలుగు వెర్షన్ స్టార్ మా ఛానెల్‌లో సాయంత్రం 5:30 గంటల నుంచి ప్రీమియర్ కానుండగా.. క సినిమా సాయంత్రం 6 గంటల నుంచి ఈటీవీలో ప్రీమియర్ కానుంది. బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమాలు మరి టీవీలో ఎలాంటి టీఆర్పీ రేటింగ్ ఆసక్తికరంగా మారింది.

# ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదు

ఐటీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి హైదరాబాద్‌లో సోదాలు కొనసాగిస్తున్నారని తెలిసిందే. నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టారు.మరోవైపు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారని వార్తలు వచ్చాయని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఐటీ దాడులపై దిల్ రాజు స్పందించారు. ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదన్నారు. ఇండస్ట్రీ మొత్తం ఐటీ దాడులు కొనసాగుతున్నాయని ఓ ప్రకటనలో తెలియజేశారు.ఐటీ అధికారులు మంగళవారం హైదరాబాద్‌లోని 8 చోట్ల



ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.వారిసు వసూళ్లు రూ.120 కోట్లు మాత్రమే..సినిమాలకు పెట్టుబడులు.. వచ్చిన ఆదాయం ఇతర అంశాలపై దిల్ రాజును ప్రశ్నించగా%%% తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలుస్తోంది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం.ఇప్పటికే ఐటీ అధికారులు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ , మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు ఆయా సినిమాలకు పెట్టిన పెట్టుబడులు, ఆదాయాలపై టాక్.

# ప్రశాంత్ వర్మ నెక్ట్స్ ప్లాన్ ఏంటి.?



గతేడాది సంక్రాంతికి హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ . తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టించడమే కాకుండా వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం హన్‌మాన్ సినిమాకు సీక్వెల్ వస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'జై హనుమాన్' అంటూ ఈ సినిమా రానుండగా.. ఇప్పటికే ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుని షూటింగ్‌కి రెడీగా ఉంది. అయితే హన్‌మాన్ తర్వాత ప్రశాంత్ నుంచి ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా సెట్స్ మీదకి వెళ్లలేదు.హన్‌మాన్ అనంతరం బాలీవుడ్ నటుడు రణ్వీర్ సింగ్‌తో కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్టార్ట్ చేశాడు ప్రశాంత్. అయితే ఈ ప్రాజెక్ట్ అనుకొని కారణాల వలన క్యాన్సిల్ అయ్యింది. దీని తర్వాత కన్నడ నటుడు రిషబ్ శెట్టితో జై హన్‌మాన్, నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో డెబ్యూ సినిమాని ప్లాన్ చేశాడు. అయితే


ఈ రెండు ప్రాజెక్టుల అనౌన్స్‌మెంట్ వచ్చి కనీసం నాలుగు నెలలకి పైగా అవుతున్న ఇప్పటివరకు అప్‌డేట్ లేదు. మరోవైపు హనుమాన్ తర్వాత జాంబీరెడ్డి సీక్వెల్ తీసే ఆలోచనలో ప్రశాంత్ ఉన్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌పై కూడా క్లారిటీ లేదు. గత ఏడాది నుంచి సెట్స్ మీదకి వెళ్లకుండా ఉన్న ప్రశాంత్ వర్మ ఈ ఏడాది అయిన తన ప్రాజెక్ట్‌లను ఫినిష్ చేస్తాడా అని ఆయన ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకులు కోరుకుంటున్నారు.

# రాంచరణ్ ఆర్‌సీ 16 టైటిల్ ఇదేనట.. హైప్ పెంచేస్తున్న బుచ్చిబాబు టీం



టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ ప్రస్తుతం రెండు సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ఉప్పెన ఫేం బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో చేస్తున్న ఆర్‌సీ 16 సినిమా కాగా.. మరొకటి సుకుమార్ డైరెక్షన్‌లో రాబోతున్న ఆర్‌సీ 17 ప్రాజెక్ట్. ప్రస్తుతానికి అభిమానులు, మూవీ లవర్స్ ఫోకస్ అంతా బుచ్చి బాబు డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపైనే ఉంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా మూడో షెడ్యూల్ జనవరి 27 నుంచి హైదరాబాద్‌లో మొదలు కానుందని వార్తలు కూడా వచ్చాయి.తాజాగా బుచ్చిబాబు టీం ఈ సినిమాకు అనే టైటిల్‌ను ఫిక్స్ చేసిందని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. త్వరలోనే అధికారికంగా టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమాకు ఫిక్స్ చేసిన టైటిల్ ఆసక్తిని పెంచుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఈ చిత్రంలో బాలీవుడ్ భామ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. జాన్వీకపూర్‌కు దేవర తర్వాత తెలుగులో ఇది రెండో సినిమా. ఆర్‌సీ 16 షూటింగ్‌ను జులైకల్లా పూర్తి చేసి.. దసరా లేదా డిసెంబర్ మొదటి వారంలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు రెడీ అవుతున్నారని తెలుస్తోంది. ఈ చిత్రానికి తంగలాన్ ఫేం ఏగన్ ఏకాంబరం కాస్ట్యూమ్ డిజైనర్ పనిచేస్తున్నాడు.

# ఔరంగజేబుగా అక్షయ్ ఖన్నా.. 'చావా' నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్




నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుండగా.. రష్మిక మందన్నా కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా వాలంటైన్స్ డే కానుకగా.. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తున్నారు మేకర్స్. ఇప్పటికే శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీ కౌశల్ ఫస్ట్ లుక్‌తో పాటు అతడి భార్యఏసు బాయి పాత్రలో రష్మిక ఫస్ట్ లుక్‌లను చిత్రబృందం విడుదల చేసింది.ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. అక్షయ్ ఖన్నా ఈ సినిమాలో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్రలో కనిపించబోతున్నాడు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861